అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 19 మార్చి 2023





గణపురం మండలంలో వడగండ్ల వాన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో శనివారం రాత్రి భారీ వడగండ్ల రాళ్ల వాన కురిసింది. దీంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. వడగండ్ల వాన దాదాపు రెండు గంటలపాటు రాళ్లతో కూడిన వర్షం కురిసింది. గాలి దుమారానికి భారీ వృక్షాలు నేలకొరిగాయి. రాళ్లవాన కురవడంతో రేకుల ఇండ్లు పగిలిపోయాయి. మండల కేంద్రంలో గాలి దుమారానికి ఒక ఆటో లేచి కింద పడింది. విద్యుత్ స్తంభాలు రెండు దిక్కుల విరిగిపోయాయి. గణపురం మండలం అంధకారంగా మారింది.








మహిళల నినాదాలతో హోరెత్తిన సభ



సభలో యువత రెడ్ సెల్యూట్



సభలో అభివాదం చేస్తున్న పార్టీ నేతలు, ఎమ్మెల్యే తదితరులు




జనసంద్రంగా మారిన భూపాలపల్లి

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు 5000మందికి పైగా ప్రజల హాజరు




మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హించ తలపెట్టిన జన చైతన్య యాత్ర శనివారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ముందుగా ఉదయం 10 గంటల నుండి జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు ఎరుపు దుస్తులు ధరించి ఎర్రజెం డాలు చేత పట్టుకొని ర్యాలీలో పాల్గొనగా డప్పు చప్పులు కోలాటాలు గిరిజన సాంప్రదాయాల నృత్యాలతో నినాదాలు ఇస్తూ ఓరెత్తిస్తూ జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ క్రీడా మైదానం వరకు కొనసాగింది.



పోతినేని సుదర్శన్‌తో ఎమ్మెల్యే మాటామంతి

వినూతన పద్ధతిలో నాయకులకు స్వాగతం...

జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో వచ్చిన ముఖ్య అతిథులకు వినూతన పద్ధతిలో స్వాగతం పలికారు. పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో సుమారు 100 మంది మహిళలకు రెడ్ డ్రెస్ కోడ్ ఏర్పాటు చేశారు. ముందుగా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తోపాటు రాష్ట్ర నాయకులు సభ స్థలానికి రావడంతో వారు రెడ్ సెల్యూట్ చేస్తూ స్వాగతం పలికారు. 10 నిమిషాల వ్యవధిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సైతం బహిరంగ సభకు మద్దతు ప్రకటించడంతో ఆయన రాకకు సైతం స్వాగతం పలికారు. దీంతో అతిథులు ఒకింత ఆశ్చర్యానికి గురైన హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే సభా వేదికపై ఆశీనులైన తమ్మినేని వీరభద్రంతోపాటు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి గిరిజన సాంప్రదాయ బద్దంగా కొమ్ములతో అలంకరించి స్వాగతం పలికారు.

జన చైతన్య యాత్రకు విశేష స్పందన...

జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన జన చైతన్య యాత్ర కు విశేష స్పందన లభించింది. బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి సుమారు 5వేలకు పైగా ప్రజలు హాజరయ్యారు. జిల్లా కమిటీ సైతం ఊహించని విధంగా ప్రజలు రావడంతో కుర్చీలు సర్దుబాటు చేయలేక ఆందోళన చెందారు. ప్రజలు ఒకింత ఎండ ఉక్కపోతన సైతం భరిస్తూ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రజలను ఉత్సాహపరిచే విధంగా సభా వేదికపై కళాకారులు పాటలు ముత్యాలతో అలరించారు.

బీజేపీకి ఛాన్స్ ఇచ్చేదే లేదు : పోతినేని సుదర్శన్ రావు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పదేపదే ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రజలను ప్రాధే యపడుతున్నాడని కానీ అసలు చాన్సే ఇచ్చేది లేదని, బీజేపీపై తిరుగుబాటు తప్పదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు స్పష్టం చేశారు. దేశంలో కొనసాగుతున్న పాలనతో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలలో రైతులకు కార్మికులకు కర్షకులకు మ హిళలకు ఉద్యోగులకు అన్ని వర్గా ల ప్రజలకు నష్టం వాటి ల్లుతుండన్నారు. బీజేపీ మళ్లీ అధికారం లోకి వస్తే దళిత గిరిజన రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర కుట్లు చేస్తుం దన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యం కావాలని బిజెపి ప్ర మాదాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.

కష్టజీవులకు కనీస వేతనం ఇవ్వాలి : వెంకటేష్

కష్టజీవులకు కనీస వేతనం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఖాళీ పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ సంపదనంతా అదానీ, అంబానీలకు కట్టబెడుతూ, దేశ ప్రజలపై భారాలను మోపుతూ దేశంలో 23కోట్ల మందిని పేదలుగా చేశారన్నారు. దేశంలో దళితులు, గిరిజనులపై దాడులు చేపిస్తూ, కులాలు, మతాల పట్ల చిచ్చులు పెట్ట డంతో పాటు బీజేపీ ఎంఎల్ఏలు, ఎంపీలు, మంత్రులు తినే తిండిపై, వేసుకునే బట్టలపై అదిపత్య చిచ్చుపెట్టి దేశాన్ని మతోన్మాద దేశంగా మార్చాలనే వికత రాజకీయ క్రీడ ఆడు తుందన్నారు. దేశం మొత్తం మతోన్మాద బీజేపీ కోరల్లో చిక్కు కొని విలవిలాడుతుందన్నారు. సామాజిక న్యాయం కోస తరాతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ల నీరు గార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నదన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట పరం చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలు పూర్తిగా తమ రిజర్వేషన్లను కోల్పో యే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికా రంలోకి వచ్చిన నిత్యావసర సరుకులు, పెట్రోల డిజీల్, వంట నూనె, వంట గ్యాస్, ధరలు మూడింతుల పెరిగా యన్నారు. దానికి తోడు ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్బీసీ, ఎయిర్ పోర్టు, రైల్వేను, సింగరేణిని ప్రైవేట్ పరం చేసి పేద నోట్లో మన్ను కొట్టిన నీచమైనా ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అన్నారు. తెలంగాణకు రైల్వేకోచ్ ప్యాక్టరీ ఇస్తానని, దానికి 40వే మంది ఉద్యోగులను కూడ కెటాయిస్తానని చెప్పి మాట తప్పారన్నారు. నేడు దేశంలో నిరుద్యోగ వ్యవస్థ 70 ఏండ్లు వెనుబడి పోయిందన్నారు. పరిపాలించడంలో ప్రపంచంలో ఫెయిల్ అయినవారు 5 మంది ఉన్నారనీ, వారిలో ఒక్కరు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇప్పటికైనా దేశ ప్రజలు బీజేపీ నిజా స్వరూపాలను తెలుసుకొని దేశంలో బీజేపీని గద్దెదించేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక్కటై పని చేయాలని పిలుపునిచ్చారు..

బీజేపీ కుట్రలు తిప్పి కొట్టాలి : బందు సాయిలు



కేంద్ర బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అయినప్పటికీ నిరుద్యోగ సమస్య తీరుస్తానని సంవత్సరానికి రెం డు కోట్ల కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్ప ప్రతీ సంవత్సరం ఉద్యో గాలన్ని టిని నిర్వీర్యం చేసి నిరుద్యోగాన్ని పెంచిందన్నారు. దేశంలో పరిశ్రమలు మూసివేశారన్నారు. దేశ సంపద మొత్తాన్ని ఛాయ్ వాళ్ళు అమ్మినట్లు ప్రపంచ దేశాలకు అమ్మే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అన్ని సంస్థలను అడ్డదారిలో కొనుగోలు చేసిన ఆదానిని కేంద్రం ప్రోత్సహిస్తుందన్నారు. పేదలకు కూడ, గూడు అం దించడమే మార్క్సిస్ట్ సిద్ధాం తమని అన్నారు. బీజేపీని ఓడించడం కోసం ఐక్యం కావా ల్సిన అవసరం ఉందని ప్రజలు అదే కోరుకున్నారని అన్నా రు.బీజేపీ ప్రభుత్వం ఓడరేవులను రైల్వే, ఎల్ఎస్ఐసి, బ్యాంకులను కార్పొరేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. తద్వారా రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు. దేశంలో బిజెపి ఆర్ధి క విధానాలు మతోన్మార విధానాల మూలంగా మత ఘర్షణలు జరిగి ఎన్నో కుటుం బాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కలిసికట్టుగా పోరాడుదాం.. సీపీఐ జిల్లా కార్యదర్శి, కొరిమి రాజ్‌కుమార్

బీజేపీకి వ్యతిరేకంగా ప్రజల హక్కులను కాపాడుకు నేందుకు కలిసికట్టుగా పోరాడుదాం అని సీపీఐ జిల్లా కార్య దర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేద ప్రజల కడుపుకొ డుతుందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, రాష్ట్రాలలో ఎదురించిన ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాల ను కూల్చుతున్నారన్నారు. కులాల, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ తెలంగాణలోకి రానివ్వద్దన్నారు. దేశంలో కేవలం 8 రాష్ట్రాలలో మాత్రమే అధికారంలో బీజేపీ ఉందని అన్నారు. దీనిని దేశ వ్యాప్తంగా ఎదగనివ్వకుండా ప్రతిపక్ష పార్టీలన్ని ఏకమై సీఎం కేసీఆర్ వెంట నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌తో పాటు సీపీఐ(ఎం)జిల్లా నాయకులు దామెర కిరణ్, కంపేటి రాజయ్య, వి. రాజయ్య చెన్నూరి రమేష్, శ్రీకాంత్, పొలం రాజేందర్, లక్ష్మణ్, శ్రావణ్, రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, లతోపాటు టిఆర్ఎస్ సీపీఐఎం నాయకులు పాల్గొన్నారు.

ములుగులో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర సక్సెస్






నవతెలంగాణ - ములుగు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా సంక్షే మం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17 ప్రారంభం అయినా జన చైతన్య యాత్ర శనివారం 450 బైకులతో భారీ ర్యాలీగా ములుగు పట్టణ పురవీధుల గుండా గ్రామ పంచాయతీ ముందు సభ స్థలికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి అమ్జద్ పాషా అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. ప్రజలు, పార్టీ నేతలు బారీగా హాజరు కావడంతో సభ విజయవం తమైంది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి,సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, బిరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గఫూర్ పాషా,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గంపల రవీందర్, సీపీఐ(ఎం) నాయకులు అల్వాల ఐలయ్య, కోటయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్,ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, రమేష్, శివకేశవ,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)పై నమ్మకం ఉంది

కేంద్రంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది ఈ సమాజంలో మహిళలు జీవించాలన్న తిరుగాలన్న భయం గుప్పెట్లో బతకాల్సిన పరిస్థితి నెలకొంది. మహిళ హక్కు చట్టాలను పగడ్బందీగా అమలు చేయాల్సిన ప్రభుత్వాలు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టీలు అధికార ప్రభుత్వాలపై పోరాటలు చేస్తున్నాయి. సిపిఐ ఎం పార్టీతోనే ప్రభుత్వాలు దిగివచ్చి మహిళలకు రక్షణ కల్పిస్తారని నమ్మకంతో వచ్చాను.



-కొయ్యద లక్ష్మి - ములుగు

పోరాటాలతోనే హక్కుపత్రాలు



జిల్లాలో పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ కాలయాపన చేస్తుంది.2005 అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వం నీరుగారుస్తుంది. సిపిఎం పార్టీ పోరాటాలతోనే పేద గిరిజన ప్రజలకు పోడు హక్కు పత్రాలు అందుతాయి.

-మంకిడి కృష్ణ,రాయినిగూడెం

సీపీఐ(ఎం)తోనే సాధ్యం

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలు ఈ భూమి మీద బ్రతకకుండ నిత్యావసర వస్తువుల ధరలు పెంచారు. వంట గ్యాస్ ధరలు తగ్గించాలన్నా,కేంద్రం మెడలు వంచలన్న సీపీఐ(ఎం)తోనే సాధ్యమవుతుందని యాత్రకు వచ్చాను. అదేవిధంగా పేదలకు డబుల్ బెడ్ రూములు అందించాలని, ఇంటి స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు అందించాలని సిపిఎం పార్టీతో కలిసి పోరాటం చేసేందుకు వచ్చాను.



-బలుగురి సుజాత, ములుగు

పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : కందుల రాజేశ్వరి, గుడిసెవాసి, పస్రా



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. మండలంలో వేల సంఖ్యలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు ఉన్నారు. ముఖ్యమంత్రి నియమించిన మంత్రివర్గ ఉప సంఘం వెంటనే తమ ప్రయత్నాలు ప్రారంభించి మంత్రి కేటీఆర్ చెప్పిన విధంగా కోటి మందికి ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇస్తామని ప్రకటించిన హామీనీ నెరవేర్చాలి. ఈ కార్యాచరణ పూర్తయ్య వరకు పోరాటం ఆగదు. ఇంకా ఎన్నో గ్రామాల్లో ఇల్లు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములు గుడిసెలు వేసేందుకు కమిటీలు వేసుకొని ప్రయత్నాలు చేస్తున్నారు. గుడిసె వాసులకు అండగా ఎర్రజెండా ఉంది. ఎర్రజెండా నీడన జెండాను నమ్ముకుని లక్షలాదిమంది గుడిసెలు వేసుకుని పోరాటంలో ముందున్నారు.

యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం : సప్పిడి ఆదిరెడ్డి, పస్రా



యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా వైఫల్యం చెందాయి. వేట రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడపీకింది. రాజ్యాంగ పరిరక్షణలో విద్యార్థులు యువకులు కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడితే వారిపై దేశద్రోహం కేసులు పెట్టి వారి ఉజ్వల భవిష్యత్తును సర్వనాశనం చేశారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు చూపించక పోగా నిరుద్యోగ సమస్య పెరగడంతో ఇతర రంగాల వైపు యువత పెడత్రోవ పడుతోంది దీనిని ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.

మహిళా హక్కుల రక్షణలో కేంద్రం రాష్ట్రం చేతులెత్తేశాయి : మమత, గృహిణి, పస్రా



మహిళల హక్కులను రక్షించడంలో కాపాడడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా వైఫల్యం చెందాయి. కేంద్రంలో రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో కాడ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి రోజురజుకు పెరుగుతూనే ఉన్నాయి. మహిళ చట్టాలను అమలు పరచడంలో జాప్యం వల్లే ఈ దారుణాలు పెరుగుతున్నాయి. మహిళలకు ఇంట బయట ఉద్యోగంలో ప్రతి చోట ఒక భద్రత అనేది ఎంతో అవసరం అందుకోసం ప్రభుత్వాలు కార్యాచరణ చేసుకోవాలి అందుకు తగ్గట్టుగా అమలుపరిచేందుకు సిద్ధపడాలి అవసరమైతే కొత్త చట్టాలను తీసుకువచ్చి మహిళలపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు చర్యలు చేపట్టాలి.

20న కొత్తపల్లి లో ఆధార్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాటారం మండలం కొత్తపల్లి లో ఆధార్ అప్డేట్ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు. 2016 కు ముందు తీసుకున్న ఆధార్ కార్డులను నవీకరణ చేసుకోవాలని సూచించారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఆధార్ అప్డేట్ కోసం సమీప గ్రామాలైన మేడిపల్లి, అంకుసాపూర్ గ్రామాల ప్రజలు ఓటర్ ఐడి లేదా బ్యాంక్ పాస్ బుక్ తో పాటు యాభై రూపాయల రుసుము చెల్లించాలని వివరించారు.



విద్యుత్ఘాతానికి గురై పాడి గేదె మృతి

నవతెలంగాణ-మంగపేట

మడంలంలోని రాజుపేట గ్రామానికి చెందిన అలపాటి శ్రీనివాసరావుకు చెందిన సుమారు 85 వేల రూపాయల విలువ చేసే పాడిగేదె విద్యుత్ఘాతానికి గురై శనివారం మృతి చెందినట్లు రైతుల తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఇంటి పక్కనే ఉన్న సింగిల్ ఫెజ్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ ఫెయిల్ కావడంతో గుర్తించని పాడి గేదే ఎర్త్ వైర్ పక్కనే ఉన్న ఫెన్సింగ్ వెంట గడ్డి మేస్తున్న క్రమం లో ఎర్త్ వైరు తాకి అక్కడికక్కడే మతి చెందినట్లు తెలిపాడు. ట్రాన్సఫార్మర్ చాలా రోజులుగా మెయింటెనెన్స కూడా చూడని విద్యుత్ అధికారుల నిర్లక్షం తోనే నేడు తన పాడి గేదే మతి చెందిందని అదే జన సంచారం తక్కువగా ఉండే ప్రాంతం కనుక ఘటన పాడి గేదే తోనే జరిగిందని అదే మనుషులు కూడా తాకితే ఎంత నష్టం జరిగి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండేదని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పశువులతో కుటుంబం పోశించుకునే తనకు జరిగిన నష్టాన్ని విద్యుత్ అధికారులు పూడ్చాలని డిమాండ్ చేశారు. వెంటనే ట్రాన్సఫార్మర్కు మరమ్మత్తులు చేసి ప్రమాదాల నుండి రక్షించాలని కోరారు.

1597మంది హాజరు : డీఐఈఓ

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో ఇంటర్ పరీక్ష మూడవ రోజు ప్రశాంతంగా జరిగిందని, శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం రెండవ భాష పేపర్ -1 పరీక్ష జరగగా 1597మంది పరీక్షకు హాజరు కాగా, 52మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి పి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 10ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జనరల్, వొకేషనల్ కలిపి 1867మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, 1597 మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, (52) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 1639మందికి గాను 1597మంది హాజరు కాగా, 42మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 228మందికి గాను 218మంది హాజరు కాగా 10మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా 97.21శాతం హాజరయ్యారని తెలిపారు.

నేరుగా పిటిషన్లు స్వీకరించిన ఎస్పీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా ఎస్పీ గాష్ ఆలం తన కార్యాలయంలో ఫిర్యాదు దారుల నుంచి నేరుగా శనివారం పిటిషన్లు స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో న్యాయం జరగకపోయినా, వారికి చట్టపరమైన సమస్యలకు పరిష్కారం దొరకకపోయినా ప్రజలు తన వద్దకు ఎటువంటి భయం లేకుండా రావచ్చునని తమ పిటిషన్లో న్యాయం ఉంటే తప్పక న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని చెప్పకనే చేసి చూపిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రతిరోజు పిటిషనర్స్ నుండి ఎస్పీ కార్యాలయంలో నేరుగా పిటిషన్ స్వీకరించి తక్షణమే న్యాయం సమకూరుస్తున్నారు. బాధితులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని వారు నిర్భయంగా తన వద్దకు రావచ్చునని వారికీ చట్టపరంగా న్యాయం జరిగేలా చూస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఎటునాగారం ఏఎస్పీ సిరి శెట్టి సంకీర్త్, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

జిల్లా నూతన ఆర్ఐ అడ్మిన్గా సిహెచ్ వెంకటనారాయణ బాధ్యతల స్వీకరన

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా నూతన అర్ఐ అడ్మిన్గా సిహెచ్ వెంకటనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ హైదరాబాద్ నుండి బదిలీపై ములుగు జిల్లాకు ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటనారాయణ రావడంతోనే హెూంగార్డ్ ఆర్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ గాష్ ఆలం హెూమ్ గార్డ్ ఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్న సి హెచ్ వెంకట నారాయణని ములుగు జిల్లా ఆర్ఐ అడ్మిన్ గా శనివారం బాధ్యతలు అప్పగించారు. ఆర్ఐ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ గాష్ ఆలం ని మర్యాద పూర్వకంగా ఎస్పీ కార్యాలయం లో మొక్క అందచేసి తన కృతజ్ఞతలు తెలిపారు.ఆర్ఐ మాట్లాడుతూ తన మీద ఎస్పీ నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా అర్మడ్ రిజర్వు విభాగంలోని అధికారులు, సిబ్బందిని ఎకం చేసి నూతన ఉత్సాహంతో పనిచేసి తగిన మార్పులు తీసుకొస్తామన్నారు.

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ- ములుగు



2022-23 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ మూడవ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ములుగు జిల్లాలో నిర్వహించబోతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేశామన్నారు. పరీక్షలు విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లదేనని గుర్తు చేశారు. పరీక్షల నిర్వహణ సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో రెండు కెమెరాలు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ముందుగానే పరీక్షా కేంద్రంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డ్యూయల్ డెస్కు, తదితర ఫర్నిచర్ అందుబాటులో ఉన్నాయా లేదా సరి చూసుకోవాలన్నారు. ఏదైనా అవసరం ఉన్నట్లయితే సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల సహాయంతో భర్తీ చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎసిజిఈ జయదేవ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిర్వహణ సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి వారి బాధ్యతలు, గైడెన్స్ కాపీ పూర్తి వివరాలు ప్రింట్ తీసి బుక్లెట్ ఇవ్వడం జరిగిందని దానిని ప్రతి ఒక్కరు చదువుకొని పరీక్షలు నిరాటంకంగా నిర్వహించుకోవడంలో సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రానికి పూర్తి బాధ్యత సిఎస్, డివో ఇద్దరు కూడా సంయుక్తంగా వహించవలసి ఉంటుందని, పరీక్షల నిర్వహణలో ఏదైనా సమస్య ఎదురైనట్లయితే సంబంధిత పోలీస్ గార్డ్ మొబైల్ ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అందరూ సమిష్టిగా పనిచేసి పదవ తరగతి వార్షిక పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం వారు విడుదల చేసినటువంటి గైడెన్స్ అన్నింటిని క్లుప్తంగా చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు వివరించారు. మంగపేట మండలంలో అనారోగ్య మృతి చెందిన ప్రసాద్ అనే ఉపాధ్యాయుడికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు సాంబయ్య, రాజు మండల విద్యాశాఖ అధికారులు దివాకర్, సురేందర్, రాజేష్, వెంకటేశ్వర్లు, 21 సెంటర్ల చీఫ్ సూపరింటెండెంటంస డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, డిసిఈబి సహాయ కార్యదర్శి విక్రం రాజ్ పాల్గొన్నారు.



జీపీని ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామపంచాయతీనీ శనివారం ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ సందర్శించినారు, గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం మరి కొద్ది రజుల్లోనే పూర్తవుతున్నందున గ్రామపంచాయతీ జమ, ఖర్చు పద్దుల కు సంబంధించిన పూర్తి వివరాలు రికార్డులలో అప్డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం పలుగుల గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన నర్సరీని సందర్శించినారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, మనసేవకులకు పలు సూచనలు చేశ్శూరు. వారి వెంట పలుగుల పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, వనసేవక్ తదితరులు ఉన్నారు

జర్నలిస్టుల సంక్షమానికి టీయూడబ్ల్యూజే కృషి..

రాష్ట్ర కార్యదర్శి రాజనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి



జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక రాజనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు... తెలంగాణ ఉద్యమంలో టీజీఎఫ్ పాత్ర ఎలాగా ఉందో.. స్వరాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం అలాంటి ఉద్యమ పాత్రనే టీయూడబ్ల్యూజే పోషిస్తుందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమానికి దేశంలోనే ఎక్కడలేని విధంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇప్పించడంతో పాటు ఉచిత వైద్యం అందేలా హెల్త్ కార్డులను సాధించిన ఘనత అధ్యక్షుడు అల్లం నారాయణ కే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో అండగా నిలిచారని తెలిపారు. 3,965మంది జర్నలిస్టులకు కరోనా సహాయం కింద రూ.5.57కోట్ల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆరు ఏళ్లుగా వివిధ కారణాలతో మృతి చెందిన 456మంది జర్నలిస్ట్ కుటుంబాలకు రూ.5.20కోట్లు అందించారని, వీరిలో కరోనాతో 64మంది జర్నలిస్టులు మరణించగా, ఒక్కొక్కరికి అదనంగా లక్ష రూపాయల చొప్పున అందించారని తెలిపారు. 62,292 జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులతో ప్రయోజనం పొందరని, 19,147 మంది జర్నలిస్టులకు రూ.5లక్షల ఉచిత బీమా సౌకర్యాన్ని అందించటం జరుగుతుందని వివరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే ఇంటి స్థలాల కల సాకారం కాబోతుందన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయండి..

ఈ నెల 25, 26 తేదీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మీడియా అకాడమీ అధ్వర్యంలో జరగనున్న జర్నలిస్టుల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాజు నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు కేక్కర్ల జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకృష్ణ, టెంజూ జిల్లా అధ్యక్షులు, అంబాల సంపత్, ఐజేయు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎర్రం సతీష్ కుమార్, జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు బండ మోహన్, టియుడబ్ల్యూజే జిల్లా నాయకులు మంతెనా సమ్మయ్య, చెరుకు సుధాకర్, పావుశెట్టి శ్రీనివాస్, టెంజు జిల్లా నాయకులు కల్లోజు రంజిత్, క్యాతం వెంకటేశ్వర్లు, జగన్, కారంగుల శ్రీనివాస్, బొమ్మన బోయిన పృథ్వీరాజ్, చిరంజీవి, రాజు , చేని శ్రీనివాస్, తోట శ్రీనివాస్, వాలి పాష, మండల రాంబాబు, తిక్క ప్రవీణ్,ఆకుతోట ప్రవీణ్, కడపక రవి,పవన్,మధు,విజయ్, సతీష్, రాజశేఖర్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు..

నర్సరీలను సుందరంగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ - కాటారం

ఊరూరా నెలకొల్పిన నర్సరీలలో అందమైన పూల మొక్కల పెంపకంతో సుం దరంగా తీర్చిదిద్దాలని కాటారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్నాయక్ అన్నారు. శనివారం మండలంలోని చిదినపల్లి, ప్రతాపగిరి గ్రామాలలోని నర్సరీలను ఆయన సందర్శించారు. నర్సరీలలో మొలకెత్తని బ్యాగులను గుర్తించి లోకల్ సీడ్ పూల మొక్కల కొమ్మలను కటింగ్ చేసి నాటాలని అన్నారు. మందార, గులాబీ, మల్లె, గన్నేరు మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అటవీ మొక్కలైన రావి, జువ్వి, వేప, కానుగ మొదలగు మొక్కలను స్థానికంగా లభించే విత్తనాలతో పెంపకం చేపట్టాలని అన్నారు. నర్సరీలలో గడ్డిని పూర్తిగా తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రెండు పూటలా మొక్కలకు నీటిని పట్టించాలని కోరారు. ఎంపీడీవో శంకర్ నాయక్తో పాటు ఉపాధి హామీ ఎపిఓ వెంకన్న, చిదినపల్లి సర్పంచ్ అంతర్గాం రాజమౌళి, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, మల్లికార్జున్, వాచర్లు పాల్గొన్నారు.



నివారణ చర్యలు తీసుకోవాలి : డీఏఓ కేఏ గౌస్ హైదర్


నవతెలంగాణ-మంగపేట

రబీ వరిలో మెడ విరుపు అగ్గి తెగులు సోకుతున్నందున రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు నివారణా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కేఏ.గౌస్ హైదర్ తెలిపారు. శనివారం మండలంలోని రాజుపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారులు, రైతులతో కలిసి రబీ వరి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంట చిరు పొట్ట దశలో ఉన్నందున రైతులు అధిక దిగుబడులకు ఎకరాకు 40 కిలోల యూరియా 20 కేజీల ఎటీపీ కలుపుకుని చల్లుకోవాలన్నారు. మండలంలో అక్కడక్కడా వరిలో అగ్గి తెగులు, మెడ విరుపు తెగులున్నందున నివారణకు రైతులు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరాకు స్ప్రే చేసుకోవాలన్నారు. పోటాష్ వాడడం వల్ల చీడ పీడలను తట్టుకొనే శక్తి వరిలో పెరుగుతుందని ఫలితంగా వరిగింజలు నాణ్యతతో పెరిగి తాలు శాతం తగ్గుతుందన్నారు. తుఫాన్ అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ మహేష్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు

నేడు, రేపు భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర

మండల కేంద్రాలలో జరగనున్న బహిరంగ సభలు
భారీ స్థాయిలో ప్రజల సమీకరణ..
బహిరంగ సభలలో పాల్గొననున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
చైతన్య యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి
నియోజకవర్గ ఇన్చార్జి మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వెంకటాపురం



సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో చేపట్టిన జన చైతన్య బస్సు యాత్ర ఆదివారం భద్రాచలం నియోజ కవర్గం లోనీ వాజేడు మండలంలోకి రానున్నదని, జన చైతన్య బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధా నాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్ర నేడు ఉదయం భద్రాచలం నియోజకవర్గం లోని వాజేడు మండలంలోకి ప్రవేశిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండల కేంద్రాలలో బహిరంగ సభలు జరగ నున్నాయని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామ, గ్రామాన వాడ, వాడలా విస్తృతంగా కరపత్రాలు పంచుతూ, వాల్ పోస్టర్లు వేస్తూ ప్రచారాన్ని నిర్వ హించడం జరిగిందని అన్నారు. జన చైతన్య బస్సు యాత్రతో భారీ సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో ప్రధానంగా గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా ఈ యాత్ర సాగుతుందని అన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత మతోన్మాద వైఖరిని ఎండ కొడుతూ ఈ జనచైతన్య యాత్ర ప్రజలను మేల్కొల్పుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ జన చైతన్య యాత్ర లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జూలకంటి రంగారెడ్డి, జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు మొదలగు నాయకులు పాల్గొంటారన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగే సభలలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయ వాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ముమ్మరంగా స్వచ్ఛభారత్ గ్రామీణ్ సర్వే

నవతెలంగాణ-మంగపేట

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వాడగూడెం గ్రామంలో శనివారం స్వచ్ఛభారత్ గ్రామీణ్ సర్వే నిర్వహించినట్లు ఇంచార్జ్ మండల పరిషత్ అధికారి పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేలో ఎంపీడిఓ, ఎంపీఓ, ఎస్బిఎం కో ఆర్డినేటర్లు, ఎన్ఆర్ఈజీఎస్, ఐకెపి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని సుమారు 250 కుటుంబాల సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. సర్వేలో ఆయా కుటుంబాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పూర్తికాని మురుగుదొడ్ల వివరాలు, తడి, పొడి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, కనీస అవసరాలపై సర్వే నిర్వహించి గ్రామస్తులకు ఆయా అంశాలపై అవగాహణ కల్పించినట్లు తెలిపారు.

ఐటీడీఏలోని 9మంది ఉద్యోగులకు నోటీసులు

సమయ పాలన పాటించని వారిపై చర్యలు
ఐటీడీఏలో ఆకస్మికంగా తనిఖీ చేసిన పీఓ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఐటీడీఏ కార్యాలయంలోని ఆయా సెక్టార్ విభాగాలను ఐటీడీఏ పీఓ అంకిత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ సెక్షన్లో నలుగురు ఉద్యోగులు, ఐటీడీఏ డీడీ విభాగంలో ఇద్దరు, ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగంలో ముగ్గురు ఉద్యోగులు గైర్హాజర్ అయ్యారు. ఉదయం 10.45 నిమిషాలు అవుతున్నప్పటికీ కార్యాలయంలో పై 9 మంది ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై పీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు ఎందుకు రాలేదని అందుకు సంజాయిషీను రాయాలని, ఆదివారం విధులకు హాజరు కావాలని సర్క్యులర్ జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా టూర్కు వెలితే టూర్డైరీలో నమోదు చేయాలని ఆదేశించారు.



కోతుల దాడిలో నాయకునికి తీవ్ర గాయాలు

మెరుగైన వైద్యం కోసం హన్మకొండ ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ -తాడ్వాయి

అడవులు, గుట్టలు, శివారు పొలాల్లో ఉండాల్సిన కోతులు ఈ మధ్య జనావాసాల్లో విచ్చల విడిగా సంచరిస్తున్నాయి. గ్రామాల్లో స్వైరవిహారం చేస్తూ.. పల్లెటూళ్లలో ఎక్కడ చూసినా అవే దర్శనమిస్తున్నాయి. గుంపులు గుంపులుగా చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలు, మహిళలు, వద్దులపై దాడులకు తెగబడుతున్నాయి. వానరమూక దాడుల కారణంగా ఇప్పటికే మండల వ్యాప్తంగా ప్రజలు అనేక మంది ఆసుపత్రుల పాలయ్యారు. తాజాగా.. కోతుల దాడిలో ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన అధికార పార్టీ నాయకుడు, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ను తీవ్రంగా గాయపరిచాయి. మండల కేంద్రానికి చెందిన దుర్గం రమణయ్య ఉదయమే ద్విచక్ర వాహనంపై పొలం వద్దకు వెళుతున్నాడు. తాడ్వాయి మండల కేంద్ర 163 వ జాతీయ రహదారిలో మసీదు వద్దకు రాగానే కోతులు కొట్లాడుకుంటూ మీదికి వచ్చాయి. కోతుల నుంచి తప్పించుకునే క్రమంలో ద్విచక్ర వాహనం స్కిడ్ అయి, రోడ్డుపై పడిపోయాడు. దీంతో గాయాలు బాగా తగిలి, కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆయనను బీఆర్ఎస్ చంద్రయ్య, పార్టీ శ్రేణులు చల్ల రజనీకర్ రెడ్డి, రఫిక్ నాయకులు కలిసి హనుమకొండ ప్రైవేట్(ఆరేపల్లి- కెఎన్ఆర్ హాస్పిటల్) ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. గతంలోనూ చాలామంది పై కోతులు దాడికి పాల్పడ్డాయి. చాలామంది ఉద్యోగులు, వ్యాపారస్తులు గ్రామస్తులను కోతులు దాడిచేసి గాయపర్చాయి. కోతుల నుంచి విముక్తి కల్పించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి :సర్పంచ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రసా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇప్పుడున్న మౌలిక సదుపాయాలు పోను మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు స్తానని సర్పంచ్ ముద్దబోయిన రాము అన్నారు. శనివారం పాఠశాలలో ప్రతినెల 3వ శనివారం పేరెంట్స్ కమిటీ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా సర్పంచ్ శ్రీ ముద్దబోయిన రాము , ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీమతి గడ్డం పుష్పాలత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయ బృందం హాజరైంది. ఈ సమావేశంలో ఎఫ్ ఏ-4 పరీక్షల మీద విద్యార్థుల ప్రగతి ,పిల్లలు ఏవిధంగా చదువుతున్నారు, 2023-2024 విద్యార్థుల యూనిఫామ్ గురించి చర్చించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో మౌళిక సదుపాయాలు అయిన తాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్తదితర సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాన్నారు. ఓపెన్ జిమ్ను ఉపయోగించుకో వాలని అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ గడ్డం పుష్పలత మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికపుడు విద్యార్థులను పరక్షిస్తూ వారి అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు .

రూ.40 లక్షలు మంజూరు : ఎంపీపీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం గ్రామంలోని 10 మంది గిరిజన యువకులకు రు.40 లక్షలు గ్రూపు లోన్ మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కు ఎంపీపీ బి రాణీ బాయి రామారావు శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సూరారం గ్రామానికి చెందిన పొలం ప్రవీణ్, మేకల రఘు, మామిదాల రమేష్, గుంటి సంపత్, సింగినేని సమ్మన్న, జేక రాజేష్, మడే రాజబాపు, రాయినేని సమ్మన్న మేకల సురేష్, కోడి మల్లేష్ల గ్రూపుకు కాంక్రీట్ మిక్సింగ్ యూనిట్ మంజూరు అయిందని ఎంపీపీ తెలిపారు. గ్రూపు సభ్యులు యూనిట్ను సక్రమంగా ఉపయోగించుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. యూనిట్ మంజూరు చేసిన కలెక్టర్ కు ఎంపీపీ బి రాణీ బాయి రామారావు కతజ్ఞతలు తెలిపారు. పలిమెల మండలం మోదేడు గ్రామానికిఅక్కడ యువకులకు 20 లక్షలు మంజూరు చేసినందుకు ఎంపీపీ బుచ్చక్క కలెక్టర్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



తలంబ్రాల బుకింగ్ ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

భద్రాచలం శ్రీ సీతారాముని కళ్యాణ తలంబ్రాల బుకింగ్ను శనివారం మంథని డిపో మేనేజర్ టీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఈశ్వర్, డిపో సిబ్బంది చంద్ర మౌళి,మహదేవపూర్ ఎంపీపీ రాణి బాయిరామారావుతో కలిసి ప్రారంభించారు. ఈనెల 30న జరిగే సీతారామ కళ్యాణ మహెూత్సవంలో భాగంగా భద్రాచలం నుండి ముత్యాల తలంబ్రాలను నేరుగా కస్టమర్లకు అందించే విధంగా టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ (కార్గో) ఏర్పాట్లు చేసిందని వారు తెలిపారు. రూ.116తో బుకింగ్ చేసుకుంటే నేరుగా ఇంటికి తలంబ్రాలు చేరవేస్తామని అన్నారు. కార్గో కౌంటర్లు అన్నింటిలో బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నేరుగా ఇంటికి భద్రాచల సీతారాముల కల్యాణ ముత్యాల తళంబ్రాలు ఆర్టీసీ వారు అందించడం మంచి పరిణామం అన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలి

నవతెలంగాణ- తాడ్వాయి

విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బీరెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య అన్నారు. శనివారం మండలంలోని బీరెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ మూడో తారీకు నుండి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి 100కు 100% ఉత్తమ శ్రేణులు పాస్ అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి కళ్యాణి, ఎస్ఎంసి చైర్మన్ అశోక్, స్టాఫ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా ఆర్యవైశ్య సంఘం పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆర్యవైశ్య హెూటల్ ప్రొప్రైటర్ భూపతి సాంబమూర్తి కుటుంబాన్ని శనివారం ములుగు జిల్లా, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు దినకర్మకు హాజరై బాధిత కుటుం బాన్ని పరామర్శించి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పాలడుగు చంద్రశేఖర్ అధ్యక్షతన 42 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు పాలడుగు చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీ అనుగం రవి, కార్యదర్శి ఎల్లంకి రమేష్ లు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు ఎలాంటి బాధలు, ఇబ్బందులు పడ్డ వారికి తమకు సాధ్యమైనంత సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, ఉపాధి, ఆర్థిక, వైజ్ఞానిక రంగాల్లో ఎదగాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు సిద్దంశెట్టి శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వైకుంఠం, బచ్చు సుబ్బారావు అనుగం రవి, విశ్వనాథం(హెూటల్), ఎల్లంకి రమేష్ సురేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



హిందూస్థాన్ డీజే యూనియన్ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా పోరిక మోహన్

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిరుద్యోగ యువత ఏర్పాటు చేసుకున్న డీజే, బ్యాండ్ మేళాలు నిర్వహిస్తూ నూతన మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హిందుస్థాన్ డీజే అండ్ బ్యాండ్ మేళా మండల అధ్యక్షునిగా పోరిక మోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా యాద సంపత్, ఉపాధ్యక్షునిగా మల్లంపల్లి చారి, కార్యదర్శిగా గణపతి, కోశాధికారిగా ఎండీ బబ్బుల్, ప్రచార కార్యదర్శిగా భూక్య సాయి, సలహాదారుగా పోరిక బాలాజీ, పర్యవేక్షులుగా పందికుంట చింటు, చంటి, కార్యవర్గ సభ్యులగా అచ్చునూరి కిరణ్, పోరిక అర్జి నాయక్, పోరిక వెంకటేష్, చందా రాము, ధరావత్ రాజు, చతుర్వేదుల రామకృష్ణ, ఇమ్మానియల్, ఉపేందర్, శానబోయిన ప్రశాంత్, సూరం రమేష్ ఎంపికయ్యారు. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సొంతంగా డీజే, బ్యాండ్ మేళాలను ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతున్నామని, ప్రజలు తమను ఆదరించాలని హిందూస్థాన్ డీజే యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోరిక మోహన్, యాద సంపత్ కోరారు.





మంత్రి ఎర్రబెల్లిని కలిసిన కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య ఆదివారం హనుమకొండ ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాను అన్ని రకాల అభివృద్ధి చేయుటకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

బైరి రంజిత్ ను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన మండలంలోని వడ్లకొండకు చెందిన తన కారు డ్రైవర్ బైరి రంజిత్‌ను శనివారం పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమ్మడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీపీ వల్లం దాసు రంగయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు, బొంపల్లి స్వామి రావు, పార్టీ కార్యకర్తలు, రంజిత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కరువు



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి తెలంగాణ సాధిస్తే, రాష్ట్రం ఏర్పడ్డాక పోరాటం చేసిన ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగకపోగా, ప్రభుత్వం నుండి కనీసం గుర్తింపు కూడా ఇవ్వడంలేదని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు మంద నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఈనెల 25న కాకతీయ యూనివర్సిటీలో జరిగే విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను శనివారం జేఏసీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏ ఒక్క రంగం కూడా అభివద్ధికి నోసుకోలేదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు ఏకతాటిపై నిలిచి ప్రభుత్వానికి తగినగుణపాఠం చెబుతామని హెచ్చరించారు. విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాగుల పవన్, రాకేష్, కష్ణ, శ్రీకాంత్, పవన్, వినయ్, సాయి కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

బ్రహ్మీ గ్రాన్యూల్‌తో జ్ఞాపకశక్తి పెరుగుదల

నవతెలంగాణ-శాయంపేట

బ్రహ్మీ గ్రాన్యూల్ వాడడం వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆయుర్వేదిక్ డాక్టర్ వై.మంజుల అన్నారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని కేజీబీవిలో శనివారం ఆయుష్ శాఖ (ఆరోగ్య, వైద్య) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదస్సు స్పెషల్ ఆఫీసర్ ఎం.మాధవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా డాక్టర్ మంజుల పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు బ్రహ్మీ గ్రాన్యూల్స్ కిట్లులను, రాగిలడ్డూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే.ధన్యకుమారి, ఉపాధ్యాయులు మంజుల, చైతన్య, శైలజ, ఇందిర తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

మోటర్ సైకిల్ అదుపుతప్పి బావిలోపడిన సర్పంచ్



నవతెలంగాణ-వేలేరు

మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు సర్పంచ్ బావిలోపడిపోయిన ఘటన మండలంలోని బండతండా సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వేలేరు గ్రామసర్పంచ్ కాయిత మాధవరెడ్డి సమావేశం నిమిత్తం హనుమకొండకు వెళ్లి తిరిగి వేలేరు గ్రామానికి వస్తుండగా నారాయణగిరి దాటిన తర్వాత బండతండకు దగ్గరలో ఉన్న వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు బైక్ తో వడడంతో మోకాళ్ళకి గాయాలయ్యాయి. విషయాన్ని గమనించిన చుట్టుపక్కల ఉన్న వ్యక్తులు తాడు సహాయంతో పైకి తీశారు. అక్కడికి చేరుకున్న వేలేరు 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ విద్యాసాగర్, పైలెట్ దయాకర్ సహాయంతో ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్ కు తరలించారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడగింపు

నవతెలంగాణ-పర్వతగిరి

సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు విధించిన గడువును మార్చి 20 వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ సమ్మయ్య శనివారం తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఓసీ, బీసీ విద్యార్థులైతే 9 ఏండ్లు నిండి 11 ఏళ్ల వయస్సు దాటని వారు, ఎస్సీ, ఎస్టీలైతే 13 ఏండ్లు దాటకూడదని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలైతే 1.50 లక్షలు, పట్టణాలైతే రూ.2లక్షలు మించని విద్యార్థులు ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్దేశించిన కేంద్రాల్లో నిర్వహించనున్న ట్లు తెలిపారు.

పేద కుటుంబంలో వివాహానికి చేయూత



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని నాజీ తండాకు చెందిన లావుడ్య అశ్విత రాంజీ ప్రథమపుత్రిక అఖిల సమీర్ వివాహం చేయడానికి ఆర్థిక స్థోమత అడ్డురావడంతో, కష్టాలలో ఉన్న కుటుంబానికి మేమున్నామంటూ సభావాట్ సురేష్, మూడు వీరాస్వామి,నునవత్ మోహన్ నాయక్,ఆశ వర్కర్స్ కున్సోత్ నీలాలు ఒక క్వింటాల్ బియ్యం, రూ.3వేల ఆర్థిక సహాయం చేసి మానవతాదృక్పథాన్నిచాటారు. సహాయం చేసిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతీపేద కుటుంబానికి మావంతుసహాయంగా ఆర్థికస్థోమత తగ్గట్టుగా సహాయం చేస్తామని తెలిపారు. వివాహ కార్యక్రమాన్ని గుగులోతూ దేవసింఘ్, గుగు లోత్ మాన్సింగ్, సభావాట్‌బాలు, బానోతు రమేష్, కున్సోతు వెంకన్నలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ జెడ్పీఎస్ఎస్‌లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన పాఠశాల అభివృద్ధి నిధులతో విద్యార్థులకు కొనుగోలు చేసిన ఆట వస్తువులను సర్పంచ్ గటిక సుష్మ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని జయించవచ్చన్నారు. అలాగే శారీరక పెరుగుదల కు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ ఎం రమేష్ బాబు, ఎస్ఎంసి చైర్మన్ గటిక మహేష్ పేరెంట్స్ కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు.

బస్సు కిందపడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-కాజీపేట

ప్రమాదవశాత్తు బస్సు కిందపడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన కాజీపేట నందు శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కాజీపేట పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఎండి గౌస్ (46) మడికొండ రామన్ స్కూల్లో బస్సు డ్రైవర్గా గత సంవత్సరం నుండి పనిచేస్తున్నారు. రోజు మాదిరిగా శుక్రవారం స్కూలు వద్ద బస్సులో పిల్లలు ఎక్కించుకొని విద్యార్థులను ఇంటి వద్ద దింపడానికి వెళుతుండగా మార్గమధ్యంలో కాజీపేట సమీపంలోని మూడు సింహాల విగ్రహం వద్ద బస్సు బ్రేక్ లోపం ఉండడంతో బస్సును స్టార్టింగ్ లో ఉంచి డ్రైవర్ దిగి ఇంజన్ వద్దకు వెళ్లి తనిఖీ చేస్తుండగా బస్సు ఆటోమేటిక్ గేర్ లో పడి బస్సు ముందు కదిలింది, దీంతో బస్సు ముందు ఇంజిన్ తనిఖీ చేస్తున్న డ్రైవర్ ఎండి గౌస్ బస్సు టైర్ కింద పడటంతో గౌస్ పొట్టపై నుండి బస్సు వెళ్లడం జరిగింది. బస్సులో ఉన్న మరొక వ్యక్తి రజాక్ వెంటనే బస్సులు నిలిపివేసి తీవ్ర గాయాలైన గౌస్‌ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి తరలించడం జరిగింది.చికిత్సపొందుతూ గౌస్ మృతి చెందినట్లు తెలిపారు. మతుని కుమారుడు ఎండి.షారుక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి100ఫీట్ రోడ్ లోని శుభం గార్డెన్ లో శనివారం జరిగిన వర్రె కిరణ్-రవళి ల వివాహానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో గంగపుత్ర మహాసభ జాతీయ అధ్యక్షుడు ఆర్‌కే ప్రసాద్, దిటి రాంచందర్, ప్రభాకర్, ముఠా నరేష్ పద్మ (మాజీ కార్పొరేటర్), తదితరులు పాల్గొన్నారు.



ప్రాణనష్ట నివారణ సీపీఆర్‌తోనే సాధ్యం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు



నవతెలంగాణ-వరంగల్

గుండెపోటుతో ఇటీవల చాలామంది క్షణాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ప్రాణ నష్టం జరగకుండా సీపీఆర్‌తోనే సాధ్యమవుతుందని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం వరంగల్ జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీపీఆర్ శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,వరంగల్ సీపీ ఏవి.రంగనాథ్, మేయర్ గుండు సుధారాణి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరిరమేష్, ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ హాజరైనారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఆడుతూ పాడు తూ కళ్లముందే తిరిగేవారు చూస్తుండగానే కార్డియాక్ అరెస్ట్ ద్వారా వ్యక్తులు క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిందంటే ఆస్పత్రికిచేర్చి వైద్య చికిత్స అందించేలోపు ఏమైనా జరిగే ప్రమాదం ఉంది.అందుకే గుండె పోటుకు గురైనవారికి సత్వరంగా ప్రాథమిక చికిత్స అందించాలని రాష్ట్ర ప్రభుత్వం సీపీఆర్ పైన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.

అత్యంత కీలకమైన కార్డియో పల్మనరీ రీససిటేషన్(సిపిఆర్)పైన ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు అశ్వినీతానాజీవాకడే, శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస నిధుల మళ్లింపు అవాస్తవం : డైరెక్టర్ ఎస్.శౌరెడ్డి

నవతెలంగాణ-కాజీపేట

బాలవికాస సంస్థపై జరిగిన ఇన్‌కం టాక్స్ దాడుల్లో సంస్థఎలాంటిమోసాలకు పాల్పడలేదని విచారణలో తేలినట్లు బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి అన్నారు. బుధవారం నుండి మూడు రోజులపాటు బాలవికాస సంస్థపై ఐటి దాడులు జరిగాయి. ఈ సందర్భంగా ఫాతిమా నగర్ లోని గల బాలవికాస కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో శౌరిరెడ్డి మాట్లాడుతూ రూ.400 కోట్ల నిధులు ఒకే సంవత్సరంలో వచ్చినవి కావని 45 ఏళ్లలో 8వేల గ్రామాలలో అనేక రకాల పథకాల విలువ అన్నారు. బాలవికాస సంస్థ ప్రజల సంక్షేమం కొరకే పథకాలు గ్రామాల్లో అమలు చేస్తుందన్నారు. ఎఫ్సిఆర్ఏ నిబంధనలను ఉల్లంఘించడం, పన్ను ఎగవేత వాస్తవం కాదని బాల వికాసకు పన్నుమినహాయింపు వర్తిస్తుందన్నారు.



భారత దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాలలో ప్రజలందరికీ తెలిసినట్టుగా బాలవికాస కుల, మత ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా ఎన్నో ప్రజా అభివద్ధి పథకాలను చేస్తూ సుమారు కోటి జీవితాలకు తోడ్పాటును అందిస్తు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గత మూడురోజులుగా బాలవికాస సంస్థలో జరిగిన ఐటి సోదాలు దురదష్టకరం బాధాకరం. గత ఐదు సంవత్సరాలుగా బాలవికాస పెద్ద ఎత్తులో నిధులను సమీకరిస్తూ 9 రాష్ట్రాలలో అభివద్ధి కార్యక్రమాలను విస్తరించింది. సమస్యలు లోపాలు జరుగుతున్నాయోమోననే కోణంలో సోదాలు జరిగాయని భావిస్తున్నామన్నారు. బాలవికాసలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా నడుస్తుంది కాబట్టి ఇబ్బంది లేకుండా ఐటి సోదాలు ముగిసాయి. బోర్డ్ మెంబర్స్, సిబ్బంది ఐటీ అధికారులకు సంపూర్ణ సహకారం అందించి వారికి ఉన్న సందేహాలను నివతి చేయడం జరిగింది.

బాల వికాస కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని తెలియచేస్తున్నాము.బాలవికాస కి సంబంధించి 40 చోట్ల దాడులు అన్నారు. కానీ 11 చోట్లు మాత్రమే సోదాలు జరిగాయన్నారు. బాలవీర సంస్థ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు ప్రజల కొరకు చేపడుతాయని తెలిపారు.

అభివృద్ధిపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధిపై నాయకులు, కార్యకర్తలు విస్తత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరిలో పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిపై విస్తత ప్రచారం నిర్వహించాలని, జరుగుతున్న అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరారు. ఇంకా జరగాల్సిన అభివద్ధిపై ఆలోచన చేయాలని చెప్పారు. వివిధ పథకాల వారిగా ఆయా పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. పనులు నిర్ణీత కాలంలో వేగంగా పూర్తి చేయాలని అందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని మంత్రి నియోజకవర్గం నాయకులను ఆదేశించారు.



ఈ ఏడాది పూర్తి చేయాల్సిన పనులపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రజా ఉపయోగ పనులపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పైసెస్ బోర్డు లేకపోవడంతో ఇబ్బందులు

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లో స్పైసెస్ బోర్డు ల్యాబ్ లేకపోవడం వల్ల వ్యాపారులు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో స్పైసెస్ బోర్డు ఏర్పాటుచేసిన సుగంధ ద్రవ్యాల నాణ్యత పెరుగుదలపై రైతులకు శిక్షణ మరియు పసుపు, మిర్చి వ్యాపారస్తులకు సుగంధ ద్రవ్యాల పై ఎక్స్పోర్ట్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, స్పైసెస్ బోర్డు అమలు చేయబోతున్న వివిధ స్కీములపై ఏర్పాటుచేసిన సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పసుపు ఉత్పత్తిలో వాడకంలో ఎగుమతిలో భారతదేశం ప్రధానమైనదని అన్నారు. భారతదేశ మిరప పంట ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉందన్నారు. వరంగల్ ఖమ్మం కరీంనగర్ జిల్లాలలో మిరప పంట అధిక విస్తరణలో సాగు చేస్తున్నట్లు తెలిపారు. స్పైసెస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ విజిష్ట మాట్లాడుతూ పసుపులో సమగ్ర సస్యరక్షణ మరియు మిరప, పసుపు నిర్వహణ నిల్వ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పురుగుమందుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రొజెక్టర్ స్లైడ్స్ ద్వారా వివరించారు.కార్యక్రమంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ అధ్యక్షుడు సాంబశివరెడ్డి, బాలాజీ స్పైసెస్ గ్రోవెర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజిరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి అల్లే సంపత్, ప్రతినిధులు కైలాస హరినాథ్, గౌరీశెట్టి శ్రీనివాస్, రాజేష్, వంశీ, మిలాన్, సదానందం, హరిబాబు, రామ్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

'వరంగల్ పశ్చిమ'ను అభివృద్ధి చేయండి : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమగ్రాభివద్ధికై వీలైనంత త్వరగా నిధుల మంజూరు మరియు అపార్ట్మెంట్ వాసుల సమస్యలపై ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బిఆర్కే భవన్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్‌ని కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమస్యల పై వినతిపత్రం సమర్పించిన అనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ గౌరవ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ఈనెల 23న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వం చేయనున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలన్నారు.

అలాగే అపార్ట్‌మెంట్ వాసుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయా లని ప్రిన్సిపాల్ సెక్రెటరీ అరవింద్ కుమార్‌ని కోరడంతో వారు సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ చీఫ్‌విప్ తెలిపారు.



పుణ్య క్షేత్ర యాత్ర రైలును సద్వినియోగం అభినందనీయం

నవతెలంగాణ-కాజీపేట




రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భారత్ గౌరవ్ పుణ్య క్షేత యాత్ర రైలును యాత్రీకులు భక్తులకు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని పుణ్య క్షేత్ర రైలు కాజీపేట నోడల్ అధికారి, సీనియర్ డీఎంఈ సందీపకుమార్ అన్నారు. రైల్వేశాఖ 75వ ఆజాది కా అమృత్ మహోత్సవ్లో భాగంగా ఐఆర్సిటీసీ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ ఆధ్వర్యంలో రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాలతో దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసిన భారత్ గౌవర్ పుణ్యక్షేత యాత్ర రైలుకు కాజీపేట రైల్వే జంక్షన్ రైల్వే అధికారులు భాజా భజయంత్రిలతో శనివారంమధ్యాహ్నం ఘనంగా స్వాగతం పలికారు. ఈ రైలులో పూరీ-కోణార్క్, గయా, కాశీ, అయోధ్య, ప్రయాగ తదితర పుణ్య క్షేత్ర దర్శనాల దర్శనంకు బయలు దేరేందుకు కాజీపేట రైల్వే జంక్షన్ కు వచ్చిన యాత్రీకులకు రైల్వే అధికారులు భారత స్కౌట్ అండ్ గైడ్స్ తో మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం అందచేశారు.

రైలు సికింద్రాబాద్ నుంచి కాజీపేట రైల్వే జంక్షన్కు చేరుకోగానే యాత్రీకులను తీసుకెళ్ళి రైలులో ఎక్కించి, కేటాయించిన భర్తులలో కూర్చోబెట్టి, వీడ్కోలు పలికారు. రైల్వే జంకల్లో బయలు దేరిన యాత రైలుకు సీనియర్ డీఎంఈ సందీపకుమార్ జెండా ఊపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేశాఖ అన్ని వర్గాల ప్రజలు తక్కువ ఖర్చు (ప్యాకేజీ) తో దేశంలోని ముఖ్య పుణ్య క్షేత్రాలు, చారిత్రిక ప్రదేశాలను దర్శించుకునేందుకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేసిందన్నారు. ఈ రైలులో యాత్రీకులకు అన్ని వసతులతో పాటు పుణ్య క్షేత్రాల దర్శనం కల్పించడం జరిగిందన్నారు. ఈ రైలు ఎనిమిది రాత్రులు ఈ రైలులో యాత్రీకులకు అన్ని వసతులతో పాటు పుణ్య క్షేత్రాల దర్శనం కల్పించడం జరిగిందన్నారు. రైలు ఎనిమిది రాత్రులు, తొమ్మిది పగలులతో అన్ని పుణ్య క్షేత్రాలు, చారిత్రాక ప్రదేశాలను దర్శింపచేసి తిరిగి భక్తులను గమ్యస్థానాలకు చేర్పిస్తుందని తెలిపారు.

రైల్వేశాఖ అన్ని వర్గాల ప్రజలను దష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేస్తున్న ఈలాంటి పుణ్య క్షేత్ర యాత్రలను ఉపయోగించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివింతో హనుమా నాయక్, రైల్వే సీసీఐ రాజ్ గోపాల్, స్టేషన్ మాష్టర్ బాలరాజు తదితరులతో పాటుగా స్థానిక రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


55వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం గ్రామంలోని మసీద్ దగ్గర గల పలు కాలనీల్లోవరంగల్ మున్సిపాలిటీ మంజూరు చేసిన జనరల్ ఫండ్ నిధుల నుండి రూ.10 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికంరవీందర్‌గౌడ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య, గ్రామ రైతుబంధు కో-ఆర్డినేటర్ చింతల రమేష్ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గజాల గోవర్ధన్,దేశిని వీరస్వామి, ఉప్పు ప్రభాకర్, బూర రామకృష్ణ, ఉప్పు రమేష్, చింతల రవి, చింతల కోటి, ఖాజా మోహినుద్దిన్, రఫిక్, మోసిన్, సర్వార్, అతిఫ్, కాసిఫ్, వాసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లులో నిర్వహించిన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి శనివా రం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోతు సింగులాల్ స్థానిక సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి నరసింగం, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తక్కల్లపెల్లి భాస్కర్ రావు, ఎంపీటీసీలు మల్లయ్య,భాస్కర్,కుల పెద్దలు గాలి జెంగెలి, కుమారస్వామి, కమిటీ సభ్యులు చంద్రమౌళి, శీలం నాగరాజు,వక్కల రాజు, తొర్రి లక్ష్మణ్, రమేష్, చంద్రయ్య, రాములు, నర్సయ్య, కట్టమల్లు, నాయకులు గూడ నరేందర్ వర్మ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి రూ.5 వేలు విరాళం

ఏనుగల్ యాదవ కులస్తులకు కుల దైవం గంగమ్మతల్లీ దేవాలయం, ఎల్లమ్మ తల్లీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ పాల్గొని దేవాలయానికి తన వంతుగా రూ.5016లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పెదకాసు చంద్రమౌళి, వైస్ చైర్మన్ శీలం నాగరాజు, కులపెద్దలు గాలి జంగలి, పెండ్లి కుమారస్వామి, కమిటీ మెంబెర్స్ పెండ్లి రమేష్, పెండ్లి రవి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ, ఉపకులాలను మోసం చేస్తున్న బీజేపీ

ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్



నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బిజెపి మొండి వైఖరిని మాదిగ ప్రజలకు తెలియజేసి చైతన్యవంతం చేయడం కొరకై పాదయాత్రలు చేపట్టడం జరిగిందని ఈ పాదయాత్ర శనివారం నాటికి 8 వరోజు పర్వతగిరి మండల కేంద్రానికి చేరుకుందని ఎం ఎస్ పి మండల ఇంచార్జి జిల్లా ధర్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, గీసుగొండ మండల కన్వీనర్ పూర్ణయ్,స్థానిక ఎంపిటిసి బొట్ల మహేంద్ర లు మాట్లాడారు. గత 9ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగ, ఉప కులాలను మోసం చేస్తున్నదని, బిజెపి ప్రభుత్వం మీద తిరగబడాల్సిన బాధ్యత మాదిగ బిడ్డలమైన మనకు ఎంతోబాధ్యత ఉందని స్పష్టం చేశారు.అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షులు గా చిన్నపెల్లి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా అబర్లవంశీ, కార్యదర్శిగా పసుల భరత్, ఉపాధ్యక్షుడుగా చిన్నపెల్లిఅజయ్, ప్రచార కార్యదర్శి చిన్నపెల్లి హరీష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బొట్ల కుమార్ లింగాల జాను, బొట్ల శ్రీకాంత్, హరీష్, గాడిపెల్లి చేరాలు, పసుల ఎల్ల య్య, మునిగే ఎల్లమ్మ మచ్చ లక్ష్మీ పూలమ్మ, వీరమ్మలు పాల్గొన్నారు.

అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

పూలే సామాజిక న్యాయవేదిక అధ్యక్షుడు ప్రసాద్



నవతెలంగాణ-కాశిబుగ్గ

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు సరిగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని అఖిల భారత మహాత్మ జ్యోతిరావు పూ లే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ అన్నారు. టీఎస్ పి ఎస్ సిపరీక్షా పత్రం లీకేజీని నిరసిస్తూ శనివారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్ర జాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేడల ప్రసాద్ మాట్లాడుతూ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డితమ పదవులకు రాజీనామా చేసి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలన్నారు.కార్యక్రమంలో సామాజి కవేత్త పెరుమాల్ల లక్ష్మణ్, రాష్ట్ర నాయకుడు కొమురయ్య, రౌతు శ్రీను, మేడిగ సతీష్, బీసీ సంఘం నాయకులు పోతన వెంకటేశ్వర్లు, కళా వెంకట్, రామస్వామిపాల్గొన్నారు.


నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



నవతెలంగాణ-చిన్నగూడూరు

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తన నివాసంలో శనివారం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధారాసింగ్, చెన్నయ్య, మరిపెడ మాజీ మండల కో ఆప్షన్ ఆయుబ్ పాషా, సర్పంచ్ మల్లయ్య, గౌరీష, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.


మానుకోటలో ఎంపీజే నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికను రాష్ట్ర ఎంపీజే అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసిం ఆధ్వర్యంలో నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎంపీజే కార్యవర్గ అధ్యక్షులుగా యం.డి. ఇబ్రాహీం అలీ, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అదిల్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.డి. ఇక్బాల్, యం.డి. సత్తార్, యూసూబ్, షబ్బీర్, రబ్బాని, ఇంతియాజ్, సాబీర్, ఉస్మాన్, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి యం.డి. జమీల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. శనివారం బయ్యారం, గార్ల మండలాల కౌన్సిల్ సమావేశాలు మండలంలోని స్థానిక వీభీకే ఫంక్షన్ హాల్లో సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీతో పాటు పోడు భూములకు పట్టాలు ఇతర ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజాపోరు మహా పాదయాత్ర బయ్యారం నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పాదయాత్ర జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రకి ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. యాత్ర బయ్యారం నుండి మహబూబాబాద్, వరంగల్, ములుగు, జనగామ, భూపాలపల్లి మీదుగా ముగింపుగా హన్మకొండలో వేలాదిమందితో బహిరంగ సభతో ముగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, పుసులూరి రంగయ్య, నాగేశ్వరరావు, కలింగ రెడ్డి, కృష్ణ మూర్తి, మాగం లోకేష్, రాజు, గంగరబోయిన రాజు, వెంకటేష్, స్వామి, కాంతమ్మ, బైరోజు శ్రీనివాస్, జనార్ధన్, శివ, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని కమ్మవారి ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్ నాయకులు అడిదెల వీరభద్రయ్య - మనెమ్మ కుమార్తె వివాహ మహోత్సవానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ హాజరై నూతన వధూవరులు పూజిత-రాజులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, మండల నాయకులు జర్పుల శ్రీనివాస్, అజ్మీరా దేవోజి, కళ్యాణ్, భూక్య హరిరామ్, గుగులోత్ మంగీలాల్, జర్పుల రాము, భూక్యా శ్రీను, అజ్మీరా శ్రీకాంత్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

రైతు హామీలను నెరవేర్చాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-బయ్యారం



ఢిల్లీ సరిహద్దుల్లో సంవత్సరం కాలం పాటు జరిగిన వీరోచిత రైతంగ పోరాటానికి కేంద్రంలోని మోదీ సర్కార్ తలొగ్గి రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతాంగ సమస్యల్ని పరిష్కరిస్తానని చెప్పి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఢిల్లీలో జరిగే మహా ధర్నాకు శనివారం బయలుదేరి వెళ్లే సందర్భంగా ఆయన మాట్లాడారు. 700కు పైగా రైతుల ఆత్మ బలిదానాలు, వీరోచిత రైతాంగ పోరాటం ఫలితంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో జరిగే మహాధర్నాకు అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా నుండి నాయకులు బయలుదేరి వెళుతున్నట్టు ఆయన తెలిపారు. ఈసమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎస్.పుల్లన్న, ఎస్కే.బాబు, ఆలకుంట్ల సాయిలు, ఊడుగుల లింగన్న, తాజ్‌పాషా, యశోద, యాకూబ్, నాగవెల్లి శ్రీను, డి.దేవా, బేతమల్ల వెంకన్న, బిక్షపతి, యాకూబ్ పాషా, బంగారు అంజయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పశ్న పత్రాలలీకుపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి

టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిషన్ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్న పత్రాల లీక్ చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, హైకోర్టు అడ్వకేట్ గుగులోత్ కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం పై రాష్ట్రం సాకు చూపుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి పరీక్షలో అక్రమాలు జరిగినట్టు సిట్ నిర్ధారణకు వచ్చిందని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.11 ఏళ్ల తర్వాత నిర్వహించిన గ్రూప్-1తో పాటు ఇటీవల నిర్వహించిన జూనియర్ లెక్చరర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, డివిజనల్ అకౌంట్స్ ఆఫసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ ఇలా మొదలైన పరీక్షలు టీఎస్ పీఎస్సీ నిర్వహించినప్పటికీ వాటన్నింటినీ రద్దు చేయడం వెనక లీకు వీరులు ఉన్నట్టు ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు చేయడం ఆ తర్వాత పేపర్లు లీక్ చేయడం వెనక కుట్ర దాగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి టీఎస్ పీఎస్సీ ద్వారా నిర్వహించే ప్రతీ పోటీ పరీక్ష బాధ్యతాయుతంగా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జరిగిన అవకతవకలు, లీకులను పూర్తిస్థాయిలో బయటపెట్టేందుకు దోషులను సీబీఐకి అప్పగించాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

దుకాణ లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు ఆన్లైన్లో కట్టాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులు తమ తమ దుకాణా లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొర్రూర్‌లో ఉన్నటువంటి దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను మీసేవ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని లేనియెడల దుకాణాలను సీజ్ చేయబడతాయని అన్నారు. అలాగే ఇంటి పన్నులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దుకాణ ఫీజులు కూడా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. లేనియెడల పెనాల్టీ విధించబడుతుందని ఆయన హెచ్చరించారు.తమ లైసెన్సులను రెన్యువల్ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. బిల్‌కలెక్టర్‌లు అందుబాటులో ఉంటారని వారికి సహకరించగలరని కోరారు. నూతనంగా గృహ నిర్మాణాలు చేసేవారు పర్మిషన్ ఆన్లైన్లో అప్లై చేసి అనుమతులు వచ్చిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలని, ఫ్రంట్‌సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్, చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్ట ప్రకారం శిక్షకు అర్హులైతారని, జరిమానాలు కూడా విధించబడతాయని ఆయన పేర్కొన్నారు.



పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట పశుమిత్రల ధర్నా - సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న పశుమిత్రలకు ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించి వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్డిఓ రామ్ రెడ్డికి అందజేశారు.ఈసందర్భంగా పశుమిత్రలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎండి నజియా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి



గా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించే పాడి పరిశ్రమకు సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా పశువులకు వివిధ రకాల వ్యాధుల బారిన పడినప్పుడు పశుసంవర్ధక శాఖకు పశుపోషకులకు మధ్య వారధిగా ఉంటూ పశువులకు వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్న పశుమిత్రలను ప్రభుత్వం ఆదుకోకపోవడం సరైనది కాదని విమర్శించారు. పశుమిత్రులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు పశుమిత్రులకు యూనిఫామ్‌లు, గ్లౌజులు, మాస్కులు, కిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని భద్రతా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, జిల్లా కమిటీ సభ్యులు బసవ రామచంద్రు, పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొంగరి మంగ, యూనియన్ జిల్లా మండల నాయకులు కే సంధ్య రాజేశ్వరి, రజిత, సిహెచ్ సంధ్య, వైదేహి, మనీలా, శ్యామల, అనూష, అనిత, స్వప్న, కే.స్వప్న, సిహెచ్. మంజుల, ఆర్.స్వప్న, శ్రీలత, అనిత, టి.సంధ్యారాణి, సిహెచ్ స్వప్న, సరళ, ఎం శ్రావణి, వివిధ మండలాల పశుమిత్ర వర్కర్స్ పాల్గొన్నారు.

వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించకపోతే నిరవధిక సమ్మె

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ వీవోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించకపోతే నిరవధిక సమ్మె తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో మూడు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా చివరి రోజు శనివారం జిల్లా కేంద్రంలో ఐకెపి లతోపాటు గ్రామ సమైక్య సభ్యులు కలిసి సీపీఎం ఆఫీసు నుండి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొదుపు సంఘాల పుస్తకాల నిర్వహణకు కేటాయించబడిన వీఓఏలకు అదనపు పనులు చెబుతూ పనిభారం మోపుతూవేతనాలు పెంచకుండా శ్రమదోపిడీకి పాల్పడుతుందని విమర్శించారు. డ్వాక్రా మహిళలకు పావలావడ్డీలు, అభయహస్తం, శ్రీనిధి పొదుపులు, శ్రీనిధి వడ్డీలు, బ్యాంకు నుండి వడ్డీల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వమే ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేశారు. వివోఏలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గ్రేడింగ్ పద్ధతి తీసేయాలని, నేరగా ఖాతాలో వేతనాలు జమ చేయాలని, ఆన్లైన్ పనులను రద్దు చేయాలని, గ్రామ సంఘానికి పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వివోఎల సమస్యలు పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని, ఐకేపీ వివోఏలు అందరూ కలిసి రావాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, ఐకేపీ వీఓఏ యూనియన్ జిల్లా నాయకులు కందుల శోభారాణి, చింత మౌనిక, నీలం కృష్ణవేణి, శ్రీలత, పవన్ లలిత, పురుషోత్తం, నెహ్రూ, శ్రీనివాస్, హనుమంతు, అశోక్, రవీందర్, సకీనాలతో పాటు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టి అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. డిసిపి సీతారాం, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పలు అంశాలపై సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజమౌళి, టి.వెంకటస్వామి, సత్యనారాయణ, రాగల్ల ఉపేందర్ తదితరులు తెలిపిన సమస్యల పరిష్కారం



కోసం చర్యలు తీసుకుంటామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో వారికి సంబంధించిన భూ సమస్యలు, విద్యా సమస్యలు, ఎస్సీ, ఎస్టీ కేసుల నష్టపరిహారాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనాలు సిద్ధం చేయాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పిల్లలతో కలిసి భోజనాలు చేయాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం, హైదరాబాద్‌లోని పబ్లిక్ స్కూళ్లలో సీట్లు పెంచేందుకు, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తానని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తానమని, ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్ డే నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి కోర్నలియస్, పిపి రమేష్, డిఇఒ రాము, డిసిఒ కిరణ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, ఎసిపిలు కొత్త దేవేందర్‌రెడ్డి, రవి చందర్, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఘటనలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండలం ఎర్రకుంట తండా గ్రామం సురేష్‌నగర్‌కు చెందిన ప్రమీల మృతి చెందగా మృతదేహనికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయార్థం 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అన్ని రకాల ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జెడ్పి కో ఆప్షన్ ఎండి.ఖాసీం, బొద్దుగొండ సర్పంచ్ ముక్క లక్ష్మణ్ రావు, సురేష్ నగర్ తండా సర్పంచ్ రాజశేఖర్ లు పాల్గొన్నారు



కేసముద్రంరూరల్ : సికింద్రాబాద్ అగ్నిప్రమాదంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజు ప్రశాంత్ మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి తక్షణ సహాయార్థం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా నాయకులు నీలం దుర్గేష్, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, మండల నాయకులుగణపారపు రమేష్, శతకోటి నరేష్, టేకుల శ్రీను, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రామ, మండల నాయకులు ఉన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అధికారంలోకి రావడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రజలను కోరారు. హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గాంధీనగర్, మైలారం, కిష్టాపురం గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ గడిచిన 9 ఏండ్ల కేసీఆర్ పాలనలో ప్రజలెవరు సంతోషంగా లేరన్నారు. డబ్బా ఇల్లు వద్దు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని ఇచ్చిన హామీలు హామీలు గానే నిలిచిపోయాయని విమర్శించారు. పాకాల చెరువులో లిఫ్ట్ ఏర్పాటు చేసి కొత్తగూడ, గంగారం ఏజెన్సీ మండలాల రైతులకు సాగునీరు అందించాలని రాష్ట్ర



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండుగల చేసారని ప్రస్తుతం పనికిరాని ఆంక్షలతో రైతులపై బీఆర్ఎస్ భారం మోపుతుందని ఆరోపించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు ఇస్తామని, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామన్నారు. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతులకు ఫ్రీ కరెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ తదితర పథకాలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు.ఈ యాత్రలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ గంగారం ఎంపీపీలు బానోత్ విజయ రూప్ సింగ్, సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పిటిసిలు ఈసం రమ, పులుసం పుష్పలత, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిలి, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి సయ్యద్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మం డల పార్టీ నాయకులు బోడ ఈర్య, లక్ష్మీనారాయణ, శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ దోషులను శిక్షించాలి

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపి కారకులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి టీఎస్పీఎస్సీ బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థి నిరుద్యోగులు టీఎస్పీఎస్సీ విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి గత మూడు సంవత్సరాలుగా అహర్నిశలు కష్టపడి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతుంటే పేపర్ లీకేజీ ఘటనలు చోటు చేసుకోవడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ ప్రభుత్వానికి తెలంగాణలోని విద్యార్థి, నిరుద్యోగుల జీవితాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ప్రభుత్వం స్పందించి టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలన్నింటి పై సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గూగులోతు నరేష్ నాయక్, సేవాలాల్ సేన మండల ప్రచార కార్యదర్శి చిరంజీవి నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలవలంబిస్తున్న ప్రభుత్వాలు : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా కాంగ్రెస్ పార్టీ నేతలు చేపట్టిన హాత్ సే హాత జోడో యాత్ర శనివారం ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 21, 23 వార్డులో నిర్వహించారు. ఈ జోడో యాత్రలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మన్‌సాన్‌పల్లి లింగజి, నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్‌ను అందించామని, విద్యుత్ బిల్లులను రద్దు చేశామని, ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి పేదలను ఆదుకున్నామని, సబ్సిడీ ఎరువులను సరఫరా చేసామని చెప్పారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్ళి పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొరెల్లి సిద్దులు, మహేశ్వరం శ్రీనివాస్, దేవర సత్తయ్య, పులిగిల్ల శివకుమార్, కీసర దిలీప్‌రెడ్డి, దోర్నాల వెంకటేశ్వర్లు, మాజిద్, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వేముల మల్లేశం, జయ మల్లేశం, మోటె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటి రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మతోన్మాద భావాజాలాన్ని గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. కార్పొరెట్ శక్తులకు ఊడిగము చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పచెబుతూ ప్రజలపై ధరల భారాలు మోపుతూ రాజ్యంగ హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు బండకింది బాలనారాయణ, ఎడబొయిన రవీందర్‌రెడ్డి, బైరగొని బలరాములు, మిన్నాలపురం ఎల్లయ్య, రామగల్ల అశోక్, కల్లెం శైలజ, తాడురి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్పీ శరత్ చంద్ర

నవతెలంగాణ-మహబూబాబాద్



పోలీసులు శారీరక ధృడత్వాన్ని కాపాడుకోవడానికి, మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ మహిళా సిబ్బందికి నిర్వహించిన ఖోఖో, కబడ్డీ పోటీలలో విజేతలకు శనివారం ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ క్రీడలు వ్యక్తిలోని నాయకత్వ లక్షణాలను వెలికి తీయడంతో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు.క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వా సాన్ని పెంచుతాయని, ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు, గేమ్ ఆర్గనైజర్ అర్.ఐ సురేష్, టౌన్ సీఐ సతీష్, రూరల్ సీఐ రమేష్, అర్.ఐ నరసయ్య, లాల్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సట్టు సోమయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఇనుగుర్తి మండలానికి చెందిన సీపీఎం పార్టీ సభ్యులు సట్టు సోమయ్య కుమారుడు సట్టు సురేష్ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సురేష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి మృత దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. సోమయ్య కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చాగంటి కిషన్ గంజి వెంకట్‌రెడ్డి, కావటినరసయ్య, ఆవులవెంకన్న, బండిసత్యం, గంజిసంజీవరెడ్డి పాల్గొన్నారు.

డ్రం సీడర్ సాగుతో అధిక దిగుబడులు : ఏడీఏ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



డ్రం సీడర్ సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు శోభన్ బాబు అన్నారు. శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో డ్రం సీడర్ ద్వారా విత్తిన వరి పొలంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ శోభన్ బాబు మాట్లాడుతూ డ్రం సీడర్ ద్వారా సాగు చేయడం ద్వారా కూలీల ఖర్చులు నాటు ఖర్చులు తగ్గడమే కాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. అదేవిధంగా పంట కాలం కూడా పది రోజుల ముందుగా వస్తుందని అన్నారు. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉంది కావున ఒక బస్తా పొటాష్, అరబస్త యూరియా ఎకరానికి వేసుకోవాలని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు హైడ్రోక్లోరైడ్ 2 ఎంఎల్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, ఏఈవోలు భరత్ చంద్ర, రవితేజ, రైతులు పాల్గొన్నారు.

పునరావాసం కల్పిస్తాం.. తరలింపుకు సహకరించండి

దొరవారి తిమ్మాపూర్ గిరిజనులతో డీఎఫ్ఓ రవి కిరణ్

నవతెలంగాణ-గూడూరు




దొరవారి తిమ్మాపూర్ గ్రామంలోని గిరిజనులందరికి పునరావాసం కల్పిస్తాం.. గ్రామ తరలింపుకు సహకరించాలని మహబూబాబాద్ డిఎఫ్ఓ రవికిరణ్ గిరిజనులను కోరారు. గూడూరు అటవీ శాఖ కార్యాలయంలో శనివారం దొరవారి తిమ్మాపురం గిరిజనులతో, ఆదివాసి సంఘాల నాయకులతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. అడవిలో జీవనం కొనసాగిస్తున్న దొరవారి తిమ్మాపురం గిరిజనులకు ప్రభుత్వం నుండి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, గ్రామాన్ని తరలించేందుకు సహకరించాలని అన్నారు. ఏజెన్సీ గ్రామము కనుక మట్టేవాడ, కొంగర గిద్ద ప్రాంతాలలో కోల్పోతున్న భూములు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, సకల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందరూ సహకరించాలని కోరారు. గిరిజనుల అంగీకారం మేరకు మాత్రమే పునరావాసం కల్పిస్తామని తేల్చి చెప్పారు. ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌డిఓ చంద్రశేఖర్, ఎఫ్ఆర్ఓ బి.సురేష్, ఎస్సై బి.సతీష్ గౌడ్, ఆదివాసి సంఘాల రాష్ట్ర ముఖ్య నాయకులు వట్టెం ఉపేందర్, ఈసం సుధాకర్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దాం

తహసీల్దార్ రమేష్ బాబు

నవతెలంగాణ-పెద్దవంగర



మలి దశ ఉద్యమంలో సబ్బండ వర్గాల ప్రజలను ఉద్యమం వైపు తిప్పిన గొప్ప నాయకుడు ఆచార్య జయశంకర్ సార్ అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని తహశీల్దార్ రమేష్‌బాబు అన్నారు.మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు కోసం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శుక్రవారం తహశీల్దార్‌ను కలిశారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ జయశంకర్ సార్ విగ్రహాన్ని తానే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు మల్లికార్జునచారి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తహశీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శంకర్, వేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, శ్యామ్ సుందర్ చారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ముందుకు వెళ్దాం : చల్ల లింగారెడ్డి

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండలంలోని సొసైటీలోని రైతుల, పాలకవర్గం సహకారంతో సొసైటీని ముందుకు తీసుకువెళ్దామని పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని సొసైటీ కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సమావేశం నిర్వహించారు. పాలకవర్గం సమీక్షలో సొసైటీలో జరిగిన లావాదేవీలు రావాల్సిన అప్పులు సమావేశంలో ప్రవేశపెట్టారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు నల్ల మాస యాకయ్య, కత్తి కృష్ణ, డోనికల ఏకాంబరం, గుండెబోయిన మల్లేష్, తవ్వల జయపాల్, ఇన్చార్జి సీఈఓ రాజేష్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ సంపత్‌కుమార్ ప్రజలను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఒకటవ వార్డు పరిధిలో ఈనెల 20 ,21 ,23తేదీల్లో సీఎస్ఐ చర్చిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజలు కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. మానవులకు అత్యంత సున్నితమైన కండ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

కలెక్టర్‌ని కలిసిన ఎంఎన్ఎస్ అధ్యక్షుడు



నవతెలంగాణ-వరంగల్

నూతనంగా వరంగల్ జిల్లాకలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ పీ ప్రావిణ్య ని రాష్ట్ర ఎంఎన్ఎస్ యూత్ అధ్యక్షుడు దూపాకి దయాకర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దళిత, బహుజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతీ సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు అందే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఆయన తో సంపత్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నవ తెలంగాణ-వేలేరు

జెడ్పీహెచ్ఎస్ వేలేరు పాఠశాలలో శనివారం లీవ్ అండ్ లెట్‌లైవ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పడకంటి రాము జన్మదినం సందర్భంగా పాఠశాలలో చ దువుతున్న నిరుపేద విద్యార్థుల కు ఒక్కొక్కరికి 12 నోటు పుస్తకాలను లివ్అండ్ లెట్ లైఫ్ ఫౌండేషన్ హను మకొండ ఇంచార్జ్, ఉపాధ్యాయుడు బొల్లం కుమారస్వామి తనసొంత ఖర్చులతో విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగకుమారి, వన్నాల శ్రీనివాస్, గడ్డి శ్రీనివాస్, సుదర్శన్, సమ్మెట వీరయ్య, శీను విద్యానంద్, రాజన్న, సారయ్య, శ్యాంసుందర్, తబిత, స్వరూప, తదితర ఉపాధ్యా య బృందం పాల్గొని రాముకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరానికి ఐదవతరగతి ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని దేవి శనివారం తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈనెల 20 తో గడువు ముగుస్తుందన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న నిర్వహించబడుతుందని, ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

20న అన్నారంలో తైబజార్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 20న ఉదయం 11గంటలకు తైబజార్ వేలం నిర్వహించ నున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎండి.మొయినోద్దీన్ శనివారం తెలిపారు.ఆసక్తి కలిగిన వారు తైబజార్ నియమ నిబంధనల మేరకు వేలం పాట జరుగుతుందని, పూర్తివివరాల కొరకు సెల్ నెం.8008064084,944155091 నెంబర్లను సం ప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రానికి చెందిన బుర్రసతీష్ మమత వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు అమరవాది రవి, జనసేన మండల అధ్యక్షులు మహమ్మద్ రహీమ్ వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోశనివారం చేరడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి కాంగ్రెస్ పార్టీ లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్, జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ, మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునిల్, మండల్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ రహీమ్ పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య, నర్సింహుల గూడెం మాజీ సర్పంచ్ కట్కూరి బాబు, ఒంటిమామిడి పల్లి మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, నందనం ఎస్సీ అధ్యక్షులు యాకర అశోక్,వనమాల కనపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మానుపాటి రాజు, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధార్థ నగర్ నివాసి నేత్రదానం



నవతెలంగాణ-కాజీపేట

ఖాజీపేట ఫాతిమా నగర్ సిద్ధార్థనగర్ నివాసి టి.జులియానమ్మ శనివారం అకాలమరణం చెందడం జరిగింది. మృతురాలి నేత్రాలు వృధా పోకూడదని కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు టి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐపిపి టెక్నీషియన్స్ నరేందర్, రాజేంద్రప్రసాద్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ ఐబ్యాంక్‌కు పంపించడం జరిగింది. మరణానంతరం మరొకరికి ఉపయోగపడే అవయవాలను, అంధులకు వెలుగులు ప్రసాదించిడానికి జూలియానమ్మ నేత్రాలను ఐబ్యాంకు అందించినందుకు కుటుంబ సభ్యులు మర్రెడ్డి, రాణి, ఆరోగ్యరెడ్డి, రోజ్ మేరి,థామస్‌రెడ్డి, సునీత మేరి,ఇన్నారెడ్డి,ఆంథోనిమేరి, ఆరోగ్యరెడ్డి, నిర్మలామేరిలను 62డివిజన్ కార్పొరేటర్ రాములు,ఫాదర్ కాసు మర్రెడ్డి, చర్చి సభ్యులు దయాసాగర్, మత్యాస్ రెడ్డి, జోజిరెడ్డి, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనలు తెలిపారు.

ఒత్తిడి లేని విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-నడికూడ

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు శనివారం జడ్.పి.హెచ్.ఎస్ నడికూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మిడివేల్లి పట్టాభి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లల విద్యాపరమైన ఎదుగుదలకు తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని, విద్యార్థులు ఒత్తిడి లేని వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, నరసయ్య, విజయ, వెంకటేశ్వరరావు, సునీత, జయ, శివచేతన్, తిరుపతయ్య సుమలత, మాధవిలత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్ అన్నారు. గ్రేటర్ 55వ డివిజన్ భీమారంమసీదు సమీపంలోని పలు కాలనీలలో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో మంజూరైన రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో 55వ డివిజన్‌లో మెరుగైన అభివృద్ధి పనులు పూర్తి చేసి రాష్ట్రంలోనే డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. మైనారిటీ పెద్దలు అడిగిన వెంటనే రోడ్డు పనులు చేయించేందుకు సహకరించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు కాలనీవాసులు, కార్పొరేటర్‌కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టు దేవస్థానం చైర్మెన్ చింతల లక్ష్మణ్‌యాదవ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు, 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య, గ్రామ రైతు బంధు కోఆర్డినేటర్ చింతల రమేష్, సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గజాల గోవర్ధన్, దేశిని వీరస్వామి, ఉప్పు ప్రభాకర్, బూర రామకృష్ణ, ఉప్పు రమేష్, చింతల రవి, చింతల కోటి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గో సేవతోనే ప్రతీఇల్లు సుభిక్షం : ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి

గోసేవతోనే ప్రతి ఇల్లు సుభిక్షమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 2వ డివిజన్ వంగపహడ్‌లో యాదవ కమ్యూనిటి హాలు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సాకేత రామాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గోవుల పెంపకంతోనే రైతులకు ప్రత్యామ్నయ ఆదాయమన్నారు. గోవువల్ల మానవుడికి అనేక ఆరోగ్యపరమైన చిక్కులు తొలగి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని అన్నారు. ఆవుపాలు శ్రేష్టమైనవని, గో మూత్రంలో ఎన్నో ఔషదగుణాలున్నాయని, గోవు పేడ ద్వారా అనేక ప్రయోజనాలున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికో గోవును పెంచుకొని గోసంపదను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్, డైరెక్టర్ గందు అశోక్ యాదవ్, విలీన గ్రామాల కార్పోరేషన్ డివిజన్‌ల అధ్యక్షుడు నేరెళ్ల రాజు, బీఆర్ఎస్ నాయకులు జంగ రమేష్, బొమ్మగాని వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పనాసింగులాల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



దళిత కాలనీకి విద్యుత్ సరఫరా నిలిపివేతపై నిరసన

ఏఈతో వాగ్వివాదానికి దిగిన మహిళలు

పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

ఎట్టకేలకు దళిత కాలనీకివిద్యుత్ సరఫరా



నవతెలంగాణ-శాయంపేట

దళిత కాలనీవాసులు తమ ఇళ్లకు విద్యుత్ మీటర్లు బిగించుకోవాలని, అక్రమంగా వేసిన వైర్లను విద్యుత్ అధికారులు తొలగించడానికి వెళ్లగా కాలనీ వాసులు అడ్డుకొని సీఎం కేసీఆర్ దళితులకు ఉచిత కరెంటు ఇస్తామని ప్రకటించారని, మీటర్లు బిగించుకోమని, బిల్లులు చెల్లించమని దళిత కాలనీవాసులు తెలియజేశారు. విద్యుత్‌సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ ఏఈ రాజ్ కుమార్ దళిత కాలనీకి శనివారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రాత్రి అయినప్పటికీ కరెంటు రాకపోవడంతో కాలనీవాసులు పెద్దసంఖ్యలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించారు. ఏ ఈ తో వాగ్వాదానికి దిగారు. పోలీసుల రంగప్రవేశంతో గొడవ సద్దుమణిగింది. కరెంటు ఇవ్వడంతో దళిత కాలనీవాసులు శాంతించి వెళ్లిపోయారు. ఈ ఘటన మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. దళిత కాలనీలో ప్రతి ఇంటికి వెయ్యి రూపాయలు చెల్లించి విద్యుత్ మీటర్ బిగించుకోవాలని, 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందని, ఆపై యూనిట్లకు మాత్రమే విద్యుత్ చార్జీలు చెల్లించాలని విద్యుత్ అధికారులు గత మూడు నెలల నుండి అవగాహన కల్పిస్తున్నారు. శనివారం విద్యుత్ ఏఈ రాజ్ కుమార్ సిబ్బందితో దళిత కాలనీలో విద్యుత్ మీటర్లు బిగించుకోవాలని తెలియజేస్తూ అక్రమంగా వినియోగించుకుంటున్న విద్యుత్ సర్వీస్ వైర్లను తొలగిస్తుండగా, కాలనీవాసులు అధికారులను అడ్డుకున్నారు. సీఎం కేసీఆర్ తమకు ఉచిత కరెంటు ఇస్తున్నారని, మీటర్ ఎందుకు బిగించుకోవాలని, బిల్లులు చెల్లించమని ఖరాకండిగా తెలియజేశారు.

దీంతో ఏఈ రాజకుమార్ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించగా వారి ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించినందుకు, దళిత కాలనీకి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో శనివారం ఉదయం 8 గంటలకు సరఫరా నిలిపివేశారు. రాత్రి ఏడైనప్పటికీ విద్యుత్ ప్రసారం జరగకపోవడంతో 100మంది కాలనీవాసులు విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించారు. అక్కడే ఉన్న ఏఈ రాజకుమార్‌తో వాగ్వివాదానికి దిగారు. మీటర్ బిగించుకుంటే ముక్కు పిండి బిల్లులు వసూలు చేస్తారని, ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు ఉచిత కరెంటు ఇస్తామని ప్రకటించారని ఏఈ తో వాదనలు చేశారు.

విషయం తెలుసుకున్న పోలీసులు సబ్‌స్టేషన్ చేరుకొని దళిత కాలనీవాసులు, విద్యుత్ అధికారులతో మాట్లాడారు. ఉన్నతాధికారులను పిలిపించి కాలనీవాసులతో మాట్లాడించాలని, ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఇచ్చి గొడవ సద్దుమణిగేల చేయాలని ఇరువర్గాలకు నచ్చచెప్పారు. ఎట్టకేలకు కరెంటు ప్రసారం చేయడంతో దళిత కాలనీవాసులు శాంతించి వెళ్లిపోయారు.

హసన్‌పర్తి జీజేసీలో మితిమీరిన సీఎస్ ఆగడాలు

నన్నే పత్రికలకు ఎక్కిస్తారా అంటూ అసహన వేదింపులు

పరీక్ష ఎలా రాస్తారో చూస్తానంటూ విద్యార్థులకు బెదిరింపులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలు విద్యార్థులకు శాపంగా మారాయి. శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి తాను చేయని తప్పుకు శిక్ష వేసారంటూ కళాశాల యాజమాన్యంతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆందోళనకు దిగినవిషయంపై ఎగ్జామ్ చీఫ్ సుపరింటెండెంట్ కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నారు. శనివారం రెండవ సంవత్సరం ఆంగ్ల పరీక్షరాస్తున్న విద్యార్థులపై తన ప్రతాపాన్ని చూపించిందని పలువురు విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారు. చీఫ్ సుపరింటెండెంట్‌గా పనిచేస్తున్న నన్నే పత్రికలకు ఎక్కించి పరువుతీస్తారా అంటూ ఆగ్రహంతో ఊగిపోయినట్లు పలువురు విద్యార్థులు తమ ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు. నాలుగురోజులు రెండు లాంగ్వేజ్ పరీక్షలే రాసారని ఇక సబ్జెక్టులు ఎలా రాస్తారో మీసంగతి చూస్తానంటూ పరీక్ష రాసే విద్యార్థులపై తమ అక్కసును వెల్లబోసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి కక్ష్యపూరితమైన చీఫ్ సూపరింటెండెంట్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడమే కాకుండా వేదింపుల వల్ల పరీక్ష రాసే విద్యార్థులు మానసికంగా ఆందోలనకు గురై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

ఇప్పటికైన ఇంటర్మీడియేట్ ఉన్నత విద్యామండలి ఉన్నతాధికారులు చీఫ్ సూపరింటెండెంట్‌ను తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియేట్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతల నుంచి తప్పించి మరో అధికారిని నియమించాలని తల్లిదండ్రులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత ఐపీఈ ఉన్నతాధికారులు ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు తలెత్తి ఆత్మాహత్యాయత్నాలను నిలువరిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

టిపిఎస్సి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా అధ్య క్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, అశోక్ రెడ్డి, కార్యదర్శి భాకం హరిశంకర్ నిరుద్యోగ యువతతో కలిసి శనివారం హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో ఇంతేజార్‌గంజ్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించిన అనంతరం న్యాయవాదుల పూచికత్తుపై బిజెపి నాయకులను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ పిలుపుమేరకు నిరుద్యోగులకు జరిగిన అన్యాయానికి నిరసన తెలుపుతూ రాస్తారోక చేయడం జరిగిందని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమని అరెస్టు చేయడం అన్యాయమన్నారు. లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలని సెట్టింగ్ జడ్జితో విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని అలాగే నష్టపోయిన విద్యార్థులకు రూ.1లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, కాసు శిల్ప, సెక్రటరీ గడ్డల కుమార్, వెంకటేశ్వర్లు, మహేష్, మురళీకృష్ణ, మాదాసు రాజు,ఒంటెల ప్రసాద్, శ్యాంసుందర్, గోదాసి చిన్న నిరుద్యోగులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్యాసింజర్ వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్యాసింజర్ వాహనదారులు సమాజంలో బాధ్యతగా వ్యవహరించి సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను ఆరికట్టాలని ఎంపీడీఓ రామక్రిష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆటో, ట్రాలీ, లారీ డ్రైవర్ల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్లు కూడా తమకు అనుమానాస్పదంగా కనిపించిన బాలబాలికలను, స్త్రీలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి కదలికలపై నిఘా ఉంచి మంచి నిబద్ధతతో సత్ప్రవర్తనతో ఆపై అధికారుల దష్టికి తీసుకురావాలన్నారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి ప్రతి ఒక్కరూ సహకరించి ప్రభుత్వానికి అండగా నిలిచిఅందరి ప్రశంసలు పొందాలని ఆటో, ట్రాలీ, లారీడ్రైవర్లను కోరారు. తప్పిపోయిన, పారిపోయిన పిల్లలు, కు టుంబ కలహాల వల్ల ఇల్లు వదలి వచ్చిన స్త్రీలు, రైల్వేస్టేషన్లో, బస్ స్టేష న్లలో, కనబడితే వెంటనే 100, 1098కు సమాచారం ఇచ్చి వారికి రక్షణ గా నిలవాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన డ్రైవర్లు అనేకమంది ప్రశంసలు పొందుతూ మంచివిలువలు కలిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. మానవ అక్రమ రవాణ, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు, అశ్లీల చిత్రాలు, సైబర్ క్రైమ్ నేరాల మీద సరైన అవగాహన కలిగి సమాజంలో ఇలాంటివి జరగకుండా అరికట్టడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీడబ్ల్యుసీ చైర్ పర్సన్ అనిల్ చంద్రరావు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపెల్లి సుదర్శన్, డైరెక్టర్ రెజీనా చిన్నప్ప, జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ , బత్తుల కరుణ, రాజ్యలక్ష్మి, చైల్డ్ లైన్ టీం మెంబర్ జ్ఞానేశ్వరి, మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఈసంపల్లి సంజీవ, మడికొండబాబు, హెచ్ఎం కే.పద్మ, ఆటో డ్రైవర్ నాయకులు మేకల ప్రభాకర్, ఆరేపల్లిస్వామి, తాళ్లపల్లి మధు, వివిధ అడ్డ యూనియన్ నాయకులు 60 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ వినయ్‌కు కన్నీటి వీడ్కోలు



నవతెలంగాణ-పరకాల

పట్టణానికి చెందిన వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ కుమార్ శుక్రవారం అనారోగ్యంతో మతి చెందడంతో శనివారం పలువురు నేతలు బొచ్చు వినయ్ కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా చిన్ననాటి తోటి మిత్రులు ,ప్రస్తుత ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బొచ్చు వినయ్ పార్థివదేహానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కుటుంబానికి అండగా ఉండి ప్రభుత్వ ,పార్టీ పక్షాన అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర రైతు విత్త సంస్థ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, జిల్లా జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, ఉమ్మడి జిల్లాల గ్రంథాలయాల సంస్థ చైర్మన్, అధికారులు ,మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, స్థానిక అవార్డు కౌన్సిలర్లు, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర, బీజేపీ నాయకులు మొలుగూరి బిక్షపతి, మార్త బిక్షపతి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను, పట్టణ సంయుక్త కార్యదర్శి బట్టు రవి ,మేకల దేవయ్య, చిన్ననాటి తోటి మిత్రులు జర్నలిస్ట్ దంచనాల రాజు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నాగరాజు, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు కాలనీవాసులు మహిళా నాయకులు, భారీ స్థాయిలో చేరుకొని అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు వరంగల్ జిల్లా గ్రంథాలయ సంఘం చైర్మన్ బొచ్చు వినయ్ అకాల మరణాన్ని చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం గ్రంథాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి లక్ష్మీనారాయణ, స్థానిక సర్పంచ్ రాజారాం, వార్డు నెంబర్ మహేందర్, కోరనేల్, మధు, వేణు, రవి, భాస్కర్, తదితర పాఠకులు పాల్గొన్నారు.

నడికూడ : వరంగల్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ అనారోగ్యంతో శుక్రవారం మరణించగా నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ తరుపున నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి,నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ బొచ్చు వినయ్ పార్టీలో 2001 నుండి చురుకుగా పనిచేసే క్రియాశీలక వ్యక్తి అని అటువంటి వ్యక్తి ఈరోజు మా నుండి దూరమవడం చాలా బాధాకరమని అన్నారు.

పరామర్శించిన వారిలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, దళిత బంధు మండల కోఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ సుధాటి వెంకన్న, సమన్వయ కమిటీ సభ్యులు పాడి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంధ్యారాణి పార్థివ దేహానికి నేతల నివాళి

అశ్రునయనాల మధ్య సాగిన శవయాత్ర



నవతెలంగాణ-శాయంపేట

రైలు ప్రమాదంలో మరణించిన ఆర్ఎంపి ప్రభాకర్ భార్య సంధ్యారాణి పార్థివ దేహాన్ని శుక్రవారం రాత్రి శాయంపేటకు తీసుకువచ్చారు. శనివారం వరంగల్ జిల్లా జడ్పీచైర్పర్సన్ గండ్రజ్యోతి, టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు వేరువేరుగా సందర్శించి పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ రాజిరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భార్యను కాపాడబోయిగాయపడిన ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ ప్రభాకర్‌ను అంబులెన్స్‌లో శాయంపేటకు తీసుకువచ్చి సంధ్యారాణి పార్థివదేహాన్ని కడసారి చూపించి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం అశ్రునయనాల మధ్య శవయాత్ర నిర్వహించగా, గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడు ప్రభాకర్కు మంచి పేరు ఉన్న వైద్యుడిగా గుర్తింపు ఉండడంతో జనం శవయాత్రకు భారీగా తరలివచ్చారు. ప్రభాకర్కు స్వాతి, ప్రీతి ఇద్దరు కూతుర్లు కావడంతో, చిన్న కూతురు ప్రీతి అంతక్రియలు నిర్వహించింది.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-కాకతీయ యూనివర్శిటీ

తెలంగాణ రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల లో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు పెంచాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయి నపల్లి వినోద్‌కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు అందరికీ 30 శాతం వేతనాలు పెరిగాయి కానీ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్‌అధ్యాపకులకు ఇంకావేతనాలు పెంచలేదని ఈ సందర్భంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ రాధిక, మధు శ్రీ, శ్రీలత, వెంకటేశ్వర్లు, డాక్టర్ సుచరితపాల్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్ రావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన కూస నాగరాజు కి రూ.1.50 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్ధిదారునికి ఎమ్మెల్యే నివాసంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్ కి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కద్దూరి రాజు,మాజీ ఎంపీటీసీ పెండ్లి తిరుపతి,నాయకులు పెండ్లి ఆగారెడ్డి, చెంచు మల్లయ్య,చెంచు ప్రతాప్,చెంచు రవి,రాజారపు రాజు పాల్గొన్నారు.

కాలువలో అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క తొలగింపు



నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం మండలంలోని ఆయకట్టు రైతులకు మటు వీరారం కాలువ ద్వారా రంగాపు రం, కొత్తూరు గ్రామ రైతుల వందల ఎకరాలకు నీరు పారుతున్న పొలాలకు కాల్వకు అడ్డుగా చెట్టు కూలిపోవడంతో, గుర్రపు డెక్కలు విపరీతంగా పెరగడంతో పొలాలకు నీరు పారుదల లేక ఎండిపోతున్నాయని సంబంధిత రైతులు స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావుకి విన్నవించుకోగా వెంటనే స్పందించిన ఎంపీపీ రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బందారపు శ్రీనునిమాట వీరారం కాలువలో అడ్డుగా పడున్న చెట్టును, గుర్రపు డెక్కలను తొలగించి రైతుల పొలాలకు నీరు అందించాలని ఆదేశించగా స్పందించిన గ్రామ పార్టీ అధ్యక్షులు రైతుల పొలాలకు నీటి పారుదల అడ్డుగా ఉన్న తుమ్మ చెట్టును, కాలువలో నీటిపారుదలకు అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కలను, చెత్తాచెదారంను కూలీల సహాయంతో తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుకర్,రాజు,అనిల్,రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ తప్పనిసరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామంలోని ప్రతీ ఒక్కరూ తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా అప్ డేట్ చేయించుకోవాలని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని తాటికొండ గ్రామంలో పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రంను పరిశీలించారు. గ్రామప్రజలంతా ఆధార్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, పంచాయితీ కార్యదర్శి శేఖర్, కారోబార్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు డప్పులు, టీ షర్టులు పంపిణీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని నమిలిగొండ గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు మోటం ప్రభాకర్, పురుమాని ఐలోని ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు డప్పులు, టీషర్టులు పురుమాని కొంరయ్య, మోటం ఉపేందర్‌ల జ్ఞాపకార్థం శనివారం పంపిణీ చేశారు. కళాకారుల సేవలు ఎంతో గొప్పవని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగల ఉప్పలస్వామి, ఉప సర్పంచ్ రాంచంద్రయ్య, పురుమాని వెంకన్న, గ్రామ శాఖా అధ్యక్షుడు కోల హరిక్రిష్ణ, గుంటి రాజు, జింక బిక్షపతి, గాదె రాజు, మోటం ప్రకాష్, కడమంచి శ్రీహరి, కళాకారులు గాదె కుమారస్వామి, శ్రీధర్, ప్రభాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరిగేనా..?

అధికారంలోకొచ్చి మాటమారుస్తున్న బీజేపీ - మోసం చేస్తే ఊరుకోబోమంటున్న ప్రజలు









నవతెలంగాణ-బయ్యారం

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై బీజేపీ మోసం చేసింది. విభజన హామీ చట్టాన్ని అమలు చేస్తామని చెప్పి.. ఆ తర్వాత పక్కన పెట్టేసింది. ఏ ఒక్కదానిని నెరవేర్చలేదు. 2013లో బయ్యారంగనుల గుట్టను అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ నిర్మాణం బయ్యారంలో చేపట్టాలని తీవ్ర ఆందోళన చేపట్టారు. అప్పటి బీఆర్ఎస్ నాయకులు ఈటలరాజేందర్, దిండిగల రాజేందర్, తదితర నాయకులు, బీజేపిరాష్ట్ర, జిల్లా నాయకుల బృందం గనుల గుట్టను సందర్శించారు. కేంద్రానికి రాష్ట్రం సహకరిస్తుందని చెప్పినా వినిపించు కోలేదు. ఈటల రాజేందర్ బీజేపీలోకి చేరినా దాని గురించి ఊసే ఎత్తడం లేదు. స్థానికంగా స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తామని సభలు ఏర్పాటు చేసి, హామీలు ఇచ్చి... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి ఇప్పుడు మాట మారుస్తోంది. స్టీల్ ప్లాంట్ నిర్మాణం పై కాలయాపన చేసుకుంటూ కేంద్రం పెద్దలు కాలం వెల్లబుచ్చుతున్నారు. దీంతో బయ్యారం గిరిజన ప్రజలకు, నిరుద్యోగులకు, కార్మికులకు నిరాశే ఏదురైంది. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా 2014 ఫిబ్రవరి 18న పార్లమెంట్ ఆమోదించిన పునర్విభజన బిల్లులో 6 నెలల్లో ప్రభుత్వరంగ ఉక్కు సంస్థ అయిన సెయిల్ ఆధ్వర్యంలో రూ.30 వేల కోట్లతో బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ప్రక్రియ ప్రారంభం కాలేదు. పార్లమెంట్ ఆమోదంపొంది. రాష్ట్రపతి సంతకం కూడా అయి చట్టంలో పొందుపరచబడిన స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాలయాపన చేయడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు,ప్రజా సంఘాల ఆగ్రహం

విభజన చట్టంలో తెలంగాణాకు ఇచ్చిన ఉక్కు పరిశ్రమకు ఫీజుబులిటీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం పై మండల ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పరిశీలనలు, పరిశోధనల తర్వాత వచ్చిన నివేదికలను ఉక్కు పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపిన విషయం విధితమే. ఉక్కు పరిశ్రమ నిర్మాణం పై కేంద్రంలోని బీజేపీకి చిత్తశుద్ధి లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను టోకుగా ప్రైవేటు గుత్తేదారులకు అమ్మకానికి చూస్తుందని మండల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ఆలోచనలను ప్రభుత్వాలు మానుకోని ప్రభుత్వం రంగ ఉక్కు పరిశ్రమ బయ్యారంలోనే నెలకొల్పాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బయ్యారంలో వనరులు పుష్కలం

బయ్యారంలోనే స్టీల్ ప్యాక్టరీ నిర్మించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు స్థానికంగా పుష్కలంగా ఉన్నాయి. మండలానికి సమీప ప్రాంతాలలో మున్నేరు, పాకాల, వట్టే వాగు, తులారం వంటి వాగులలో నీరు పుష్కలంగా ఉన్నాయి.

అదేవిధంగా ఇల్లందులో బొగ్గు నిక్షేపాలు, డోలమైట్, రవాణా, విద్యుత్ లాంటి అన్ని వనరులు సమీప ప్రాంతాలలోనే 100 ఏండ్ల దాకా వనరుల కోసం వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ఉన్నాయి.



స్థానికంగా ఉక్కు పరిశ్రమ నిర్మించాలి : నంబూరి మధు, సీపీఐ(ఏం) మండల కార్యదర్శి)

కమ్యూనిష్టు పార్టీల ఉద్యమాల ఫలితంగా అక్రమ మైనింగ్‌కు తెరపడినప్పటికి మరల ప్రైవేట్ పరం చేయడానికి కుట్ర పన్నుతున్నారు. బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలి. ఈ స్టీల్ పరిశ్రమను స్థానికంగా ఏర్పాటు చేసేంతవరకు ప్రజలతో కలిసి సిపిఐ(ఎం) ఉద్యమిస్తోంది..



ఇక్కడి ఖనిజ సంపదను తరలివ్వం : గౌని ఐలయ్య, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

అపారమైన ఖనిజ సంపద కల్గిన బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమ నిర్మించాలే తప్ప ఇక్కడి ఐరన్‌ను ప్రైవేట్ సంస్థలకు తరలించే ప్రసక్తే లేదు. స్థానిక పరిశ్రమ ఏర్పాటుకు మా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. స్టీల్ పరిశ్రమ స్థానికంగా నిర్మించడం వల్ల ఇక్కడి వేలాది మంది కార్మికులకు ఉపాధి అవకాశం లభిస్తుంది. స్టీల్ పరిశ్రమకు కావాల్సిన అన్ని వనరులు స్థానిక పరిసర ప్రాంతాలలో పుష్కలంగా ఉన్నాయి. పరిశ్రమ నిర్మించే వరకు ఉద్యమాలు తప్పవు.



వనరులు పుష్కలంగా ఉన్నాయి :

గుగులోత్ కిషన్ నాయాక్ (కాంగ్రెస్ నియోజకవగర్గ నాయకులు)

బయ్యారంలో స్టీల్ పరిశ్రమకు కావాల్సిన వనరులు నీరు, విద్యుత్; రవాణా, బొగ్గు, డొలమైట్ బయ్యారం సమీప ప్రాంతాలలో పుష్కలంగా ఉన్నాయి. ఇక్కడ స్టీల్ పరిశ్రమను నిర్మించడం వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందే తప్ప ఏటువంటి నష్టం వాటిల్లదు. బయ్యారంలో స్టీల్ పరిశ్రమ నిర్మించే వరకు ఉద్యమిస్తాం.



ప్రైవేట్ పరం చేయడాన్ని అరికట్టాలి :

నందగిరి వెంకటేశ్వర్లు (ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు)

తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసి స్టీల్ పరిశ్రమకు బయ్యారంలో నిర్మించకుండా ప్రైవేట్ పరం చేసి దశాబ్దాలుగా తరలించే దొపడిని పూర్తిగా అరికట్టాలి. స్థానికంగా స్టీల్ పరిశ్రమను నిర్మిస్తేనే తప్ప ఇక్కడిని నుంచి తట్ట ఇనుపరాయిని కూడా తరలించే సమస్యే లేదు.



ప్యాక్టరీ నిర్మాణం వల్ల ఉపాధి దొరుకుతుంది :

వాసిరెడ్డి సుధీర్ (మండల ఆదర్శ రైతు)

బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని గిరిజన ప్రజలకు ఉపాధి కల్గుతుందని అలాగే మండల అభివృద్ధి ఏర్పాటు జరుగుతుంది. అనేక మంది గిరిజనులు ఉపాధి లేక వలసలు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది.



నాణ్యత గల ఖనిజ సంపద ఉంది :

తేజావత్ రవీంధర్‌నాయాక్(సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి)

బయ్యారం అడవుల్లో నాణ్యతమైన ఖనిజ సంపద ఉంది. ఇక్కడి ఖనిజ సంపదను ప్రైవేట్ పరం చేసే ఉద్దేశంను ప్రభుత్వం మానుకుని వెంటనే బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమను నిర్మించాలి.



ఉపాధి కోసం ఏదురు చూస్తున్నాం :

భూక్యా లక్ష్మీ (ఎంపీటీసీ)

బయ్యారంలో స్టీల్ పరిశ్రమ నిర్మించడం వల్ల నిరుద్యోగులైన గిరిజన యువకులకు ఉపాధి లభిస్తుందని ఆశగా ఏదురుచుస్తున్నాం. స్టీల్ ప్లాంటు నిర్మాణం జరిగే మా బతుకులు బాగు పడాతాయి.

బెస్ట్ ఫెర్ఫార్మర్ ఇన్ కన్స్యూమర్ అవార్డుకు ఎంపిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నేషనల్ కన్స్యూమర్ రైట్ కమీషన్ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరిపిన వినియోగదారుల సేవా సంస్థల ఎంపిక పోటీలో అర్హత సాధించి బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2023 అవార్డును డివిజన్ కేంద్రంలోని బత్తిని కిరణ్ సారథ్యంలో సాగుతున్న కిరణ్ ఫౌండేషన్ ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిరణ్ నియోజక వర్గకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల సేవా పురస్కారం, ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్, మాక్స్ ముల్లర్ మార్గ్, లోధి రోడ్‌లో జరిగిన వేడుకలో రాష్ట్రం తరపున ఎంపికవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ప్రజాసేవకు, కరోనా విపత్తులో చేసిన సేవలు గుర్తించి ఎన్సీఆర్సీ ఫౌండర్ చైర్మన్ ఎంవీఎల్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రసన్నకుమార్ పట్నన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు సుదర్శన్, వంగిపురపు రవికుమార్, సైకాలజిస్ట్, మోటివేటర్ రాజ్ కుమార్, దీపా అంటిల్, నికిద బాస్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన గండి వెంకటేష్, కవితల కుమారుడి వివాహ మహోత్సవం ఎల్లంపేట గ్రామంలో శనివారం అంగరంగ వైభంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, డోర్నకల్ యువనేత రవి చంద్ర ముఖ్యఅతిథులుగా హాజరై వధూవరులు గండి సాయి ఐశ్వర్యలను ఆశీర్వదించారు. వారివెంట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, యల్లంపేట సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి రఘు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆయూబ్, బీఆర్ఎస్ నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి, వల్లూరి చెన్నారెడ్డి, మురళి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్ పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలో ఎంపీపీఎస్ పాటిమీదిగూడెంలో పనిచేస్తున్న టీచర్ వాంకుడోత్ గోపీనాథ్ తన సొంత నిధుల తో జెడ్పిపిఎస్ అయోధ్య పురం. జెడ్పిపిఎస్ గూడూరు బాలుర, జడ్పీపీఎస్ మచ్చర్ల మూడు కాంప్లెక్స్ పరిధిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్ అందజేశారు. పదవ తరగతి విద్యారులు మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో అయోధ్యపురం ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, గూడూరు ప్రధానోపాధ్యాయులు కాంతారావు, మచ్చర్ల ప్రధానోపాధ్యాయురాలు సోనాబి, ఆయా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా శిశు మాసోత్సవాలు



నవతెలంగాణ-మరిపెడ

మానుకోట మహిళ, శిశు మాసోత్సవాలు మరిపెడ మండలం చింతలగడ్డ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ప్రతిరోజు మనం తినే ఆహారంలో రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు, బిఆరికెలు, మొదలగు చిరుధాన్యాలు ఉండేలా చూసుకుంటే జబ్బుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పాక నాయక్, ఎంపిటిసి కొంపెల్లి సత్యనారాయణ రెడ్డి,వెంకంపాడు సర్పంచ్ తొప్పట్ల ఉప్పమ్మ, హెచ్ ఎం రవిందర్, వెంకన్న, కార్యదర్శి అనురాధ, ఎఫ్ఏ దేవేందర్, అంగన్వాడి టీచర్లైన విజయలక్ష్మీ, స్వర్ణ, రేణుక, సబిత, రోజా, ఆశావర్కర్ శ్రీదేవి, అంగన్వాడీ ఆయాలు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎడ్జెర్లలో...

ఎడ్జెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ చిరుధాన్యాల మాసోత్సవంలో భాగంగా శ్రీమంతము, అన్నప్రసన్న అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష వెంకన్న, ఉప సర్పంచ్ బాజీ కిస్ట, లత, ప్రియదర్శిని, అంగన్వాడి టీచర్లు పెరమళ్ళ సుధా, రమణ, సుభద్ర, విజయ, ఉమా, ఆశాలు, స్కూల్ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం : జెడ్పీటీసీ



నవతెలంగాణ-పెద్దవంగర

చిరుధాన్యాలతో ప్రతి ఒక్కరికి మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, వెను కదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. శనివారం పెద్దవంగర, బావోజీ తండాల అంగన్వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాల వల్లల కలిగే ప్రయోజనాలు, మహిళల చట్టాలపై ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో చిరుధాన్యాల వినియోగం మరింత పెరుగుతుందన్నారు. వాటి విలువను ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ జమున గోపాల్, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, పరమేష్, అంగన్వాడీ టీచర్లు రేణుక, మంజుల, చంద్రకళ, సరళకిశోర, హెచ్ఎం ఐలయ్య, కారోబార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగే అందోళనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల

కేంద్ర ప్రభుత్వం తీసుక వచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోన్న సందర్భంలో రైతులకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే అ హామీలను అమలు చేయాలని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్‌చేశారు. ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పరిధిలోని చిన్న కిష్టాపురం గ్రామంలో ఏఐకేయంఎస్ అధ్వర్యంలో శనివారం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలపై మార్చి 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షల మందితో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సదస్సులో నాయకులు ఎం.వీరభద్రం, ఎస్.మంగయ్య, సిహెచ్. గణేష్, వి.సక్రు, వి.చిన్న, బి.మంగీలాల్, జగన్, బి.రాందాస్, ఎస్.కిషన్, సోమ య్య తదితరులు ఉన్నారు.

వాగ్దేవిలో ఘనంగా 25 వసంతాల ఉత్సవం

నవతెలంగాణ-సంగెం

బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ డా పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వాగ్దేవి కళాశాల 25వ వార్షిక ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశ్వంభర సొసైటీ,వాగ్దేవి కళాశాల యాజమాన్యానికి,అధ్యాపకులకు, సిబ్బందికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.25 సంవత్సరాలు పూర్తి చేసుకుని దక్షిణ తెలంగాణలో ఉన్న ఎంతో పేరుగాంచిన,ఎందరో విద్యార్థులను అందించిన గొప్ప విద్యా సంస్థలు వాగ్దేవి కళాశాలలు అన్నారు.వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ మా స్వగ్రామమమైన బొల్లికుంటలో ఇంత మంచి విద్యా సంస్థను నెలకొల్పి 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని విద్యార్థులను అత్యున్నత స్థానాలలో ఉంచుతున్న వాగ్దేవి యజమాన్యానానికి అభినందనలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన ఉపాధ్యయులచేత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు.ఇక్కడే విద్య వైద్యంతో పాటు ఉపాధి అవకాశాలు దొరుకుతా యన్నారు.ఈ సందర్భంగా వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎంపీ పసునూరి దయాకర్ బహుమతులు అందచేశారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప వైద్య బృందం అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

సర్కార్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, డెలివరీల సంఖ్య పెంచాలని కాయకల్ప వైద్య బృందం ఇంచార్జ్ బృందం మండల వైద్య అధి కారులను ఆదేశించారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు గదులను, గదులలో గల పరికరాలను పరిశీలించి వైద్య సిబ్బంది పనితీరు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా పరిశీలన బృందం డాక్టర్లు డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ రమ్యశ్రీ, డాక్టర్ శైలజలు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని బచ్చన్నపేటలో జనాభా ఎక్కువ గల పెద్ద మండలం కావడం, వీరందరూ సర్కారు వైద్యంపై ఆధారపడి ఉంటారన్నారు. వైద్యానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చక్కటి వైద్యం అందించి మంచి పేరు తేవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో బచ్చన్నపేట మండలం త్వరలోనే అన్ని వసతులు గల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరుగు తుందన్నారు. కాయకల్ప మెడికల్ టీంకు సంబంధించిన వారు వివిధ శాఖల వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఆస్పత్రిలో అన్ని వసతులు ఉన్నప్పటికీ స్టాఫ్ తక్కువగా ఉందని, మరుగుదొడ్ల వసతి కల్పించాలన్నారు. విశాలమైన ప్రదేశంలో ఆసుపత్రి ఉందని, వైద్య సిబ్బందిని పెంచితే అన్ని రకాలుగా ఆసుపత్రి మెరుగైన వైద్యంతో నిలుస్తుందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వైద్యులను భర్తీ చేసి రోగులకు త్వరలోనే షుగర్, బీపీ, క్యాన్సర్, గుండెపోటు వంటి సమస్యలు ఉన్న వారిని పరిశీలించి మండల పరిధి సర్కార్ ఆస్పత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి,డాక్టర్ సుదర్శన్ రెడ్డి, ప్రవంత్, స్టాఫ్ నర్స్ లు సునీత, జ్యోతి, వైద్య సిబ్బంది, శ్రీనివాస్, సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

క్రీడామైదానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-గార్ల

గార్ల మండల కేంద్రంలో క్రీడా కారులకు, యువతకు సౌకర్యంగా క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని తెలంగాణ యాదవ మహసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు కోరారు. ఈ మేరకు ఇల్లందు క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియాకు మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని శనివారం యువతతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు సరైన క్రీడా ప్రాంగణం లేక క్రీడల పట్ల అనాసక్తిని కలిగి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మండలంలో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ మండల కేంద్రంలో ఒక్క క్రీడా మైదానం లేక క్రీడాకారులు, యువత, ప్రజలు,మహిళలు, సీనియర్ సిటిజన్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ఇల్లెందు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఎంతోమంది ఎమ్మెల్యే అభ్యర్థులు హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం గెలిచిన తరువాత ముఖం చాటేశారని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రీడా మంత్రిత్వ శాఖ ద్వారా మండల కేంద్రానికి క్రీడా ప్రాంగణం మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యే హరిప్రియను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతీలాల్, సర్పంచ్ డి.సక్రు, నాయకులు జి.గణేష్, రావూజీ,యం. శ్రీను, గౌడ్, లచ్చు నాయక్ తదితరులు ఉన్నారు.



అకాల వడగండ్ల రాళ్ల వర్షం

ఈదురు గాలులతో నేలకొరిగిన చెట్లు, రెండు విద్యుత్ స్తంభాలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మదనతుర్తి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన అకాల భారీ రాళ్ల వర్షం పడింది. మండలంలోని తోటలు వరి పొట్ట కొచ్చి దశలో ఉండి నష్టం జరగవచ్చు అని ప్రజలు అంటున్నారు. మండలంలోని మదనతోర్తి గ్రామంలో రాళ్ల వర్షంతో ఈదురు గాలులతో గ్రామలోని చెట్లు విద్యుత్తు లైన్ పై పడడంతో వైర్లు తెగి రెండు విద్యుత్ స్తంభాలు విరిగాయని ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము అనిల్ తెలిపారు. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మండలంలోని మరికొన్ని గ్రామాల్లో రాళ్ల వర్షం పడిందని ప్రజలు తెలిపారు. మండలంలోని అధికారులు పరిశీలించి ప్రజలకు జరిగిన నష్టంపై విచారణ చేసి న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని థానేదార్ పల్లి గ్రామంలో 8వ వార్డు సభ్యులు మాచర్ల రాజు కుమారుడు మాచర్ల శ్రీరామ్ (16)అనారోగ్యంతో మరణించగా, శనివారం మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య, నాయకులతో కలిసి మతుడి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మృతుని తండ్రి రాజు కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పరిస్థితిని చూసి ఎమ్మెల్యే, ఇంటర్ చదువుతున్న కూతురు చదువుకు, కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సర్పంచ్ సురేష్, గౌడ సంఘం నాయకులు మాచర్ల రఘు రాములు, యూత్ నాయకులు గుండె మల్లేష్, గ్రామ శాఖా అధ్యక్షుడు రఘు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దెదించితేనే రాష్ట్రానికి భవిష్యత్తు

కాంగ్రెస్ నేత చేపూరి వినోద్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి గద్దె దించితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నేత చేపూరి వినోద్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటే తమ భవిష్యత్తును పేపర్ లీకేజీ పేరిట నిరుద్యోగ యువత జీవితాల్ని బుగ్గి పాలు చేశారని అధికార పాలకులపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన 9ఏండ్ల పాలనలో ఒక్కటి కూడా నోటిఫికేషన్ విడుదల చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో నిత్యం నిరుద్యోగ యువతకు నష్టం వాటిల్లుతూనే ఉందని అన్నారు. ఇంతగా నిర్లక్ష్యం వహిస్తున్న బీఆర్ఎస్ పాలనపై సీబీ సీఐడీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో యువత బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు విరాళంగా అందించిన ముక్కెర

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచన్నపేట మండలం కేంద్రంలో కర్ని కిష్టయ్య-ఎల్లమ్మ కుమార్తె రేఖ వివాహానికి సామాజిక సేవాకర్త, బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి పుస్తె మట్టెలు విరాళంగా అందించి ఆడబిడ్డకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఉమ్మెంతల మల్లారెడ్డి, మండల ఉప అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, పెండెం నాగేష్, పెద్దటి కేశయ్య, రాంబాబు, సందెల రామ్, కక్కెర్ల చంద్రం, కనకయ్య, జంజిరాల కిషన్, రాందాస్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గుత్తి సంపత్, మల్లకుమార్, మల్ల శ్రీకాంత్, పేర్న అజయ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు ఇంటివద్ద శ్రద్ధ వహించాలని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం పాపయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాదమీకోన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేసి విద్యార్థుల కోసం సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. నాణ్యమైన విద్యాబోధనపై ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు సరస్వతి, భారతి, రాజేంద్ర, వీరలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


భిక్షపతి మృతి పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నక్కల బిక్షపతి మృతి పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి జనగామ వకోదరు రెడ్డి అన్నారు. శనివారం భిక్షపతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు నీలం బిక్షపతి,మెంథాన కిష్టయ్య, కోడితాలా శేఖర్,పేట ముత్తయ్య, గట్టగాళ్ళ విష్ణు బోయిని సత్తయ్య, ప్యాట మల్లయ్య పాల్గొన్నారు.

మృతుడు యాకయ్య కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పోలెపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల యాకయ్య 10 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం దశదిన కర్మ సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి సంస్థ ప్రతినిధి, జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పయ్యావుల ప్రవీణ్ సహకారంతో 25 కిలోల బియ్యం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోశాధికారి షరీఫ్, సంస్థ ప్రతినిధులు కాసోజు రాజేష్, అనిల్ యాదవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు తల్లిదండ్రులు కృషి చేయాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల యొక్క భాగస్వామ్యం, సహకారం కావాలని తొర్రూరు ఎంఈఓ గుగులోతు రాము నాయక్ అన్నారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామంలోని జయంతి కాలనీలో ఉన్న జడ్పీహెచ్ఎస్, కోమ్మనపల్లి తండా పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లల్లో అన్నిరకాల నైపుణ్యాలు అభివృద్ధి చెందాలంటే పాఠశాలకు విధిగా ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలను పంపించేలా సహకరించాలని కోరారు.పిల్లల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచాలని తల్లిదండ్రులకు సూచించారు.ఎండాకాలంలో కూడా పిల్లలు బయటకు వెళ్లేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి నీరు ఎక్కువగా తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కె.రఘునందన్ రావు, రాయిపెల్లి యాకయ్య, ఉపాధ్యాయులు దామోదర్,రవీంద్రకుమార్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.